విజయవాడ ఎడిషన్
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

కంచి కామకోటి పీఠం వారి ఆశీస్సులతో
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ విజయవాడ

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలవి
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

32141

★ మదరాసు బుధవారం 10-1-1973 Regd. No. M 1118 THE ANDHRA PATRIKA సంపుటం : 59 సంచిక 274 పుటలు 6 వెల : 16 ఎన్‌కైజుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

విశాఖలో మళ్ళీ పోలీసు కాల్పులు

ఒకని మృతి; ముగ్గురికి గాయాలు: జనం దాడిలో ఎస్.పి.కి దెబ్బలు

'రెండు అరటిపళ్ళూ, ఓ సిగిరెట్టు పెట్టా, కిళ్ళీ యిమ్మంటే అలా పరీక్షగా చూస్తూ కూర్చుంటావే వయ్యా?'

ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్, జనవరి 9.

విశాఖపట్టంలో నేడు మళ్ళీ, వరుసగా మూడవరోజు, పోలీసులు జరిపిన కాల్పుల ఫలితంగా ఒక వ్యక్తి చనిపోయాడు, మరో ముగ్గురు గాయపడ్డారు.

ముల్కీ వ్యతిరేక ఆందోళకులు పోలీసు సిబ్బందిపై దాడి జరిపారని, యీ దాడిలో పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. సత్యనారాయణరెడ్డి గాయపడ్డారని యిక్కడకు అందిన అధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

జన సమూహం దౌర్జన్యానికి దిగేరి, నియంత్రణ మైంది.

ఆందోళకులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారని, అందువల్ల ప్రయోజనం లేకపోయేటప్పటికి పోలీసులు కాల్పులు జరిపారని, ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడని తెలుస్తున్నది.

ఆంధ్రప్రాంతంలో పారిశ్రామిక కేంద్రమైన విశాఖపట్టం ప్రత్యేక ఆంధ్రోద్యమం ప్రారంభించబడినప్పటి నుండి ప్రశాంతంగా వుండినది. అలాంటి పట్టణం పహాడీగా గత మూడురోజులనుండి పోలీసు కాల్పులకు నెలవయింది.

నేడు చివరిపోయినవ్యక్తి తనపై విశాఖపట్టంలో పోలీసు కాల్పులలో మరణించినవారి సంఖ్య మూడుకు పెరిగింది.

క్షతగాత్రులలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తున్నది.

ఆదివారం సాయంత్రం జరిగిన పోలీసు కాల్పులలో యిద్దరు వ్యక్తులు చనిపోయారు.

నిన్న సాయంత్రముకూడా విశాఖపట్టంలో పోలీసుల కాల్పులు జరిపారు అయితే నిన్నటి కాల్పులలో ఎవ్వరూ గాయపడలేదు.

విశాఖపట్టంలో గతరాత్రి 7 గంటల నుండి నేటి ఉదయంవరకు కర్ఫ్యూ విధించబడింది.

నిన్న ముల్కీ వ్యతిరేక ఆందోళకులు వెంగళరావు పేటలో వి టర్నర్స్ న త్రమువద్దవున్న పోస్టాఫీసును, బ్యాంకువున్న ఒక భవనమును, పమ్మెళ్ళవారి అయిన మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ ఎం. ఎస్. దీన్ నివాస భవనాన్ని తగులబెట్టారని, అగ్నిమాపక దళాలు హడావుడిగా అక్కడకువెళ్లి పెద్ద నష్టం జరుగకముందే మంటలను ఆర్పివేశాయని, గుంపులు అల్లరిని కొనసాగిస్తూ వుండినందువ పోలీసులు రెండు వరుసలు కాల్పులు జరిపారని, ఎవ్వరూ గాయపడలేదని పోలీసు ప్రతినిధి చెప్పారు.

ఆదివారంనాడు విశాఖపట్టంలో జరిగిన పోలీసు కాల్పులలో యిద్దరు చనిపోయారు. మరో యిద్దరు గాయపడ్డారన్నది పౌరులకు విదితమే

ఆదివారంనాడు కాల్పులు జరిగినప్పటి నుండి ఆ ప్రాంతములో పరిస్థితి చాలా ఉద్రిక్తంగా వుంది.

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల నిర్మాణమే విజ్ఞత: విదర్భ నిర్మాణానికి కుంజ్రూ సలహా

హ్యూస్టన్, జనవరి 9: తెలంగాణ, ఆంధ్ర అనే విడి విడి రాష్ట్రాలు ఏర్పాటు చెయ్యదగునని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం సభ్యులు ముగ్గురిలో జీవించి వున్న ఒకే ఒక వ్యక్తి డాక్టర్ హెచ్. వి. కుంజ్రూ ఒక సభలో పేర్కొన్నారు.

ఆ రెండు ప్రాంతాలలో ఇప్పుడు జరుగుతున్నదాన్ని బట్టిచూస్తే వాటి ప్రజల ప్రయోజనాలు సంఘటనమని అనుకొనజాలమని ఆయన ఇండియాలో తెలిపారు అందుచేత విజ్ఞత పాటించి, నిజ పరిస్థితులను గ్రహించి, రెండు రాష్ట్రాలు నిర్మించి ఉభయప్రాంతాల ప్రజలను సంతృప్తి పరచడం మంచిదని ఆయన సలహా యిచ్చారు

రెండు ప్రాంతాలను కలిపివుంచడానికి పిట్టువంటి ఒత్తిడి తగదన్నారు

మహారాష్ట్రనుంచి విడగొట్టి విదర్భ రాష్ట్రం నిర్మించాలని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం చేసిన సిఫారసును బలపరుస్తున్నానన్నారు.

ఈ సంఘంలోని మిగిలిన సభ్యులు సర్దార్ ఖుర్షీద్ అలీ, కె ఎమ్ ఫణిక్కర్

ఆంధ్రప్రదేశ్ అవతరణ పరిస్థితులను డాక్టర్ కుంజ్రూ సమీక్షించి, ఆంధ్రప్రదేశ్ అవతరణ సమ్మతితో తమ చాలాసార్లు అభ్యర్థనకు వైళ్ళా నని ప్రజాభిప్రాయం మొత్తంమీద అసంతృప్తి తనకు కన్పించిందని ఆయన అన్నారు,

చిన్నరాష్ట్రాల నిర్మాణం తమ సంఘానికి ఇష్టం కాకపోయినప్పటికి రెండుప్రాంతాలవారు విడిరాష్ట్రాలు కోరుతున్నప్పుడు కేవలం ఒత్తిడిచేసి ఒకే రాష్ట్రంగావుండే పరిస్థితి దాటిపోయిందని చెప్పారు.

పలజాబ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించినప్పుడు, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలను రాష్ట్రాలు ప్రతిపత్తి యివ్వగా లేనిది తెలంగాణరాష్ట్రం ఎందుకు ఏర్పాటు చెయ్యకూడదని తెలంగాణవారు అడుగుతున్నట్లు డాక్టర్ కుంజ్రూ పేర్కొన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పర్యటన

హైదరాబాద్, జనవరి 9: మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 11 వ తేదీన సమావేశంలో గద్వాల, వెళ్లి అక్కడినుంచి రోడ్డుమార్గాన రాజమండ్రి వెడతారు

నెలూరులో గెజెటెడ్ ఆఫీసర్ల సమ్మె

నెల్లూరు, జనవరి 9: నెల్లూరులో మాజిస్ట్రేటు హోదాలో వున్నవారు తెప్ప మిగతా గెజెటెడ్ ఆఫీసర్లు సమ్మె చేస్తున్నారు.



విద్యుత్ ఇంజనీర్ల సమ్మె విరమణ

విద్యున్మండలి ప్రతినిధి వెల్లడి: కాని విజయవాడలో ఇంకా విద్యుత్ సరఫరాలేనిస్థితి

హైదరాబాద్, జనవరి 9:

ఆంధ్రప్రదేశ్ విద్యున్మండలికి చెందిన ఆంధ్ర ఇంజనీర్లు, పలువురు చేసిన విజ్ఞప్తులను పాటించి, ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తాము ప్రారంభించిన సమ్మెను విరమించి, ఈ ఉదయం పనులలో తిరిగి ప్రవేశించినట్లు పి. టి. ఐ. వార్త తెలుపుతోంది.

మూడు రోజులపాటు ఆంధ్రప్రాంతంలో చాలామేర స్తంభించిపోయిన విద్యుత్ సరఫరా నేడు తిరిగి కొనసాగుతున్నట్లు విద్యున్మండలి ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యున్మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది సమ్మె విరమించి ఈ ఉదయం 8—30 కు పనిలో చేరనున్నట్లు తమకు రాత్రి ప్రొద్దుపోయి తర్వాత తెలియజేసినట్లు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి చెప్పారు.

ఈ సిబ్బంది అంతా ఆయిదు రోజుల సమ్మెను శనివారంరాడు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

విజయవాడనుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి తెలిపినదానినిబట్టి అక్కడ ఈ రోజుకూడా విద్యుత్ బంద్ సాగుతున్నది. సిబ్బంది పనులలో చేరినజాడ కనిపించలేదు. ఈ ఉదయం కొంతసేపు విద్యుత్ వచ్చినట్టేవచ్చి మళ్ళీ ఆగిపోయింది.

విజయవాడలోనూ కోస్తా ఆంధ్రలోనూ విద్యుత్ సరఫరా పరిస్థితిఅయోమయ స్థితిలో నేడు పడిపోయింది. విద్యున్మండలి పనివారలు సమ్మె యథాతథంగా కొనసాగిస్తున్నట్లు సంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ చలపతిరావు పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తి పని వారల సంఘ ప్రతినిధులతో కార్మిక మంత్రి హైదరాబాదులో చర్చలు జరిపినతరువాత తప్ప ఎటూ చెప్పలేమని వారు అన్నారు.

నేటి ఉదయం ఆరగంటసేపు విద్యుచ్ఛక్తి వచ్చి నిలిచిపోయింది. కొంతమంది అసిస్టెంట్ ఇంజనీర్లు 8 గంటలకు పనిలో చేరారు. తరువాత వారిని ఎన్. జి. ఒ. లు, ఇతర ఆందోళన కారులు, కొంతమంది మహిళలు సహా ఫెరాప్ చేసి పని ఆపు చేయమని కోరినట్లు చెప్పబడుతున్నది.

విజయవాడలో గుణదల సబ్ స్టేషన్ కొన్ని నిముషాల తరువాత తిరిగి మూతపడింది. సమ్మెదారులలో ఒక వర్గంవారు సమ్మె కొనసాగించాలని, విరమణకు తమను సంప్రదించలేదని పేర్కొంటున్నారు.

పార్లమెంటు ఆంధ్ర సభ్యుల సమావేశం

తెనాలి, జనవరి 9: పార్లమెంటులోని ఆంధ్ర సభ్యుల సమావేశం నేడిక్కడ జరుగుతున్నది. శ్రీయుతులు అంధ్రా పీ రెడ్డి, పుచికంటి వెంకటరెడ్డి, మద్ది సుదర్శనం, నంజీవరావు, రాజగోపాలరావు, జోసెఫ్ శ్రీనివాసులురెడ్డి, కోదండరామిరెడ్డి, కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రభృతులు పాల్గొంటున్నారు,

వీరుకాక శ్రీయుతులు ఎమ్. టి. రాజు, బయ్యపరెడ్డి, బాలకృష్ణ, తంతి, లేఖల ద్వారా మద్దతు తెలియజేశారు.

పెన్నా నదిలో వీరకాని అస్థి నిమజ్జనం: నెల్లూరుజిల్లా నాయకులు పలువురు శ్రద్ధాంజలి

నెల్లూరు, జనవరి 9: నెల్లూరులో నేటి ఉదయం 9 గంటలకు జిలా పరిషత్ అతిథి గృహం నుంచి వీరకాని అస్థికలను తీసుకొని నెల్లూరు ప్రజలు వల్ల బాజీలు ధరించి మవునంతో పెన్నానదికి వేదేగింపుగా వెళ్ళి అస్థికలను పెన్నలో నిమజ్జనం చేశారు. దారిపొడవునా అస్థికలపాత్రపై పూలమాలలు వుంచబడినవి.

ఈ సందర్భమున అక్కడే బహిరంగ సభ జరిగింది. శాసనసభా కాంగ్రెసు పక్ష ఉపనాయకుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

నెల్లూరులో 144 వ సెక్షన్ అమలులో వున్నందున సంతాపసభ ఇక్కడ పెట్టుకోవలసి వచ్చిందనీ కాని లాటివారు పదిమంది వుంటే ఏనాడో ఆంధ్ర రాష్ట్రం వచ్చి వుండేదని శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేనకూరు పోలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వీర కాని ఏ ఆశయానికి త్యాగం చేశారో ఆ గమ్యస్థానమునకు చేరవలసిన విధి మనపైన వున్నదని అన్నారు. "ఆంధ్ర దేశములో పుట్టిన ప్రతివాడూ ఆంధ్ర రాష్ట్రం వద్దని చెప్పడు. అనేక మంది పదవులను త్యజించి తుపాకీ గుళ్ళకు గురి అయ్యారు. వారికి పాపు భూతి తెలుపుతున్నాను" అని ఆయన అన్నారు.

ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి కార్యాచరణ సంఘ సభ్యులు శ్రీ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ వీర కాని, ఇంకా అనేక మంది ఆహుతి అయినందున సంక్రాంతి పండుగ జరుపుకోకూడదన్నారు. జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవమును బహిష్కరించాలని చెప్పారు. ఆంధ్ర దేశం అంతటా కర్ఫ్యూ విధించి పోలీసు శాంతి నెలకొంటుందా అని ప్రశ్నించారు.

జాతీయ నాయకత్వంలో నమ్మకం పెంచి ఆందోళనా పద్ధతిని విరమించాలి

ముందు ప్రశాంత పరిస్థితి పునరుద్ధరణకు తోడ్పడాలని సభాపతి శ్రీ పి. రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 9: "పరస్పర అవిశ్వాసంతో ప్రస్తుతం ఏర్పడిన క్లిష్ట సమయంలో సమస్యలను పరిష్కరించుకోలేక పోయాం అనే అభిప్రాయం కల్గడం ఏ ఒక్కరి మీద దోషారోపణగా భావించ కూడదు. అందువలన జాతీయ నాయకత్వములోను, భారత ప్రభుత్వంలోను నమ్మకంగ్ వుంచి, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను విడమర్చి చిమర్శించుకొనుటకు అనువైన వాతావరణాన్ని పునరుద్ధరించుటకు తోడ్పడాలి" అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ పీడిశెల రంగారెడ్డి అన్నారు ముందు పరిపాలనా యంత్రాన్ని గాడి మీదకు తీసుకొని రావాలనీ మిగిలినవి ఎంత ముఖ్యమైనవి అయినా అంతవరకు వేచి వుండవచ్చని ఆయన నేడొక ప్రకటనలో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ప్రజల అభిప్రాయాలు పూర్తిగా ప్రదర్శించబడినాయి. ఆ లక్ష్యం నెరవేరింది గనుక ఇక ఆందోళనా పద్ధతిని నిలిపివేసి న్యాయమైన పరిష్కారసాధనకు సర్వ సమస్యలను ప్రశాంత వాతావరణంలో చర్చించుకునేందుకు వీలుగా మామూలు పరిస్థితుల పునరుద్ధరణకు తోడ్పడాలి."

రాష్ట్ర శాసనసభా సమావేశాన్ని త్వరలో ఏర్పాటు కాగలదనేటువంటి ఆశను శ్రీ రంగారెడ్డి వెల్లడించారు.

శ్రీ రంగారెడ్డి ఇంకా ఇలా అన్నారు: "మంత్రివర్గంలో ఏర్పడిన అవాంతర స్థితిని గురించి సభాపతిగా నేను నిశ్రమాంతో నా అభిప్రాయం ఇంతవరకు బయటకు తెలుపకుండా వున్నాను. నన్ను గురించి ఊహాగానాలు అని కొంత నన్ను ఇరుకున పెట్టేవిగా వున్నప్పటికీ నేను ఊరుకోవలసి వచ్చింది. పరిస్థితి మెరుగు కావడానికి ఉడతాభక్తిన నేను యథాశక్తిని కృషి చేస్తున్నాను. ప్రధాన మంత్రితోను, కేంద్ర నాయకులతోను నేను ఫోన్లు వెళ్ళినప్పుడు ఈ విషయమై చర్చలు చేశాను. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన గందరగోళానికి కారణం ఏ ఒక్కవర్గం పైనా వేయడానికి ఇది సమయం కాదు.

"[illegible] ప్రకారం కొనసాగడం మన అందరి ప్రధాన కర్తవ్యం. అసలే అమాయకులైన ప్రజలు దుర్భిక్షం, అధిక ధరలు, నిరుద్యోగంతో బాధపడుతూ వుండగా మనం చూస్తూ వున్నటువంటి సంఘటనలవల్ల మరింత అల్లకల్లోలంలో పడిపోయారు. రోజా కూలీ, నాలీ చేసి బ్రతికేవాడు, చిన్న వర్తకుడు, సామాన్యుడు బాగా దెబ్బ తింటున్నారు. వానికంటే అధోగతిలో వున్న వారి స్థితి మరీ అధ్వాన్నముగా వుంది. అనేక దుర్ఘటనలలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు నా సంతాపం తెలియ జేస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నాను. జాతికి చెందినటువంటి ఆస్తి చాలా ధ్వంసం కావడం శోచనీయం.

"ప్రస్తుత పరిస్థితిపై ఒక నిర్ణయం సరిగా చేయగల్గిన స్థితి లేదు. ప్రతివారికి విశ్వాసం నశించింది. సంఘంలోని మేధావులు కూడా దీనికి గురి అయ్యారు. మంచీ చెడూ, కీడు, మేలు ఏది అనేటు వంటి విచక్షణా జ్ఞానం కూడా మనకు వశించింది. ఈ తప్పుదారి నుంచి మనం మళ్ళకపోతే మనం పదేళ్ళు మన రాష్ట్రాన్ని వెనక్కు తీసుకొనిపోయిన వారమవుతాము. ఏ ఆర్థిక అభ్యుదయ రంగాల అభివృద్ధికి మనం కృషిచేస్తున్నామో అవన్నీ ఇంకా దెబ్బ తింటాయి.

మనం ప్రతిష్ఠకోసం ప్రాకులాడకుండా మన వ్యక్తిగత ధర్మ నిర్వహణలో మనం పూర్తిగా విఫలం అయ్యామని అంగీకరిద్దాము. ప్రభుత్వము, కాంగ్రెసు వారు, ఇతరులు, ఉద్యోగులు కూడా. మన అందరి ధర్మం కూడా ప్రజలు ప్రభుత్వం జాతికి భక్తి గలిగి వుండడం, ప్రజా జీవితంలోని మర్యాదలు, విలువలు గాలికి వదిలేశాం. నలుగురిలో నగుపాట్లు పాలయ్యాం. కేంద్రం జాతీయ, అంతర్జాతీయ సమస్యల్లో నిమగ్నం కాగా వారికి సహాయ పతి ధర్మం మనకు పైన వున్నది.

"ఉద్యోగులకు వాడొక మనవి. చిన్నలకు, పెద్దలకు అధికారంలోవున్న ప్రభుత్వం పీ సభ్యులకీ చెందిన ధైర్యం వారికి [illegible] కొనసాగిస్తున్నారు. ధర్మం. ఆ ధర్మాన్ని వారు విస్మరించి ప్రవర్తించినప్పుడు ప్రజాస్వామ్యానికే ముప్పు. ఉద్యోగులకు తమ చిక్కులు తీర్చుకునేందుకు కొన్ని ఏర్పాట్లు, పద్ధతులు వున్నాయి. వారికి కొన్ని వింత సమస్యలుగా గూడా వున్నాయి. అధికారులు సత్వరమే వాటిని తీర్చడానికి ప్రయత్నం చెయ్యాలి.

ప్రజా ప్రతినిధులు అనేక స్థాయిలలో చాలా ఇబ్బందులకు లోనై వున్నారు. ప్రజల కోర్కెలు తీర్చడానికి వారి ఆత్రాన్ని నేను అర్థం చేసుకోగలను. ప్రజాభిప్రాయాన్ని మనం ప్రతిబింబించడమేగాక, వారికి పరిపక్వమైన నాయకత్వాన్ని గూడా మనం ఇవ్వవలసి వుంది. గోసనసభ కన్న వారి అభిప్రాయాలు వెల్లడి అవడానికి ఉత్తమమైన రంగం మరొకటి లేదు. అందువల్ల శాసనసభ సమావేశం ఏర్పాటుచేసి దాని ద్వారా వారి అభిప్రాయాలు వెల్లడించడం కోసం శాసనసభా సమావేశం ఏర్పాటు చేయబడుతుందనే యత్నం జరుగుతుందనడంతో నాకు ఎట్టి సందేహం లేదు."

విజయవాడలో మంగళవారం కూడా కర్ఫ్యూ అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9: విజయవాడలో నేడు నాలవ రోజు కూడా సూర్యాస్తమయం నుంచి రేపు సూర్యోదయం వరకూ కర్ఫ్యూ విధించ బడింది.

విద్యుత్ సరఫరా నేడు కూడా కొనసాగే అవకాశం లేనందువల్ల పౌరులకు గుప్పెడు నీరు లభించడం తప్ప లేదు. జిల్లాలో పరిస్థితి ప్రశాంతంగా వున్నదని, అవాంఛనీయసంఘటనలు జరుగలేదనీ ఎస్. పి. శ్రీ రామ్‌కుమార్ పేర్కొన్నారు.

నేటి ఉదయం జిల్లా అధికారులు, చీఫ్ ఇంజనీరు, సైనికాధికారులు, అకస్మాత్తుగా తిరిగి విధులను ఈ పరిస్థితిపట్ల దిగ్భ్రాంతిగా వున్నారు.

గతరాత్రి గన్నవరం విద్యార్థి నాయకుడు శ్రీ లింగం నాగభూషణం, సూజనీడు ప్రజా సమితి నాయకుడు శ్రీ కాకాని పూర్ణచంద్రరావులను అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపించారు.

అనంతపురంలో కర్ఫ్యూ

అనంతపురం, జనవరి 9: అనంతపురంలో మొట్టమొదటిసారిగా నిన్నరాత్రి 10 గంటల నుండి నేటి ఉదయం 6 గంటలవరకు కర్ఫ్యూ విధించబడింది.

నేటి ఉదయం కర్ఫ్యూ ఎత్తివేయబడింది. అవాంఛనీయ సంఘటనలేవీ జరిగినట్లు తెలియరాలేదు.

విద్యుత్ సరఫరాకు విఘాత మేర్పడుతుందనుకని యీ కర్ఫ్యూ విధించడం జరిగినట్లు తెలుస్తున్నది. అయితే విద్యుత్ సరఫరా విఫలం కాలేదు. (స్వ. వి.)

గెజెటెడ్ ఆఫీసర్ల సమ్మె ప్రారంభం

ఇది ఇలా వుండగా, గెజెటెడ్ ఆఫీసర్ల సమ్మె నేటి ఉదయం ప్రారంభమైంది. 90 శాతంమంది సమ్మెలో పాల్గొన్నారని ఒక ప్రతినిధి అన్నారు. వివరాలు అందవలసివుంది.

నేడు కూడా విజయవాడలో పోస్టాఫీసుల ఎదుట, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పికెటింగ్‌లు కొనసాగుతున్నాయి. పని పాటలు బంద్ అయినాయి.

పాలప్రాజక్టు పని వారలు జనవరి 10వ తేదీ అర్ధరాత్రి నుంచి 15వ తేదీ అర్ధరాత్రి [illegible]

భారత్‌లో వాల్ట్ హీమ్ కార్యక్రమం

ఐక్యరాజ్యసమితి, జనవరి 9: ఫిబ్రవరిలో తాను భారత ఉపఖండం సందర్శించినప్పుడు [illegible] ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్‌వాల్డ్‌హీమ్ విన్న వెల్లడించారు.

బియ్యంపై 'ఆంధ్ర సెస్సు'

వసూలుకు గుంటూరు జిల్లా బియ్యం మిల్లర్ల విరయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9: ప్రత్యేక రాష్ట్ర సిద్ధికై ఆంధ్ర ప్రాంతంలో కొనసాగుతున్న సమైక్యోద్యమానికి తోడ్పడేందుకు బియ్యం అమ్మకంపై బస్తా ఒకటికి 25 పైసలు చొప్పున 'ఆంధ్ర సెస్సు' వసూలు చేయాలని, ప్రభుత్వానికి లెవీ బియ్యం ఇవ్వడం మానివేయాలని, అమ్మకం మన్ను, తదితర వన్నుడు చెల్లించరాదని గుంటూరు జిలా బియ్యం మిల్లర్ల సంఘం అత్యవసర సర్వసభ్య సమావేశంలో 6 వ తేదీన నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ కె. అంకులు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కే. రాజేంద్రప్రసాద్ ఇంతవరకు ప్రభుత్వంలో జరిపిన చర్చల సారాంశాన్ని తెలియజేశారు.

[illegible] లలో రాజకీయ సమస్యలు గురించి చర్చిస్తానని [illegible]

గెజెటెడ్ ఆఫీసర్లపై చర్య:

ప్రభుత్వ పక్షపాత వైఖరికి ఆంధ్ర అధికారుల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9 గెజెటెడ్ ఆఫీసర్ల సంఘం కార్యనిర్వాహకులను సస్పెన్షన్‌లో వుంచటంలో ప్రభుత్వం యొక్క అన్యాయ వైఖరిని గర్హిస్తూ ఆంధ్రగెజెటెడు ఆఫీసర్ల, ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సంఘం ఒక ప్రకటన చేసింది

ఈ అన్యాయపు గెజెటెడ్ ఆఫీసర్ల నోళ్లు నొక్కివేయటం అన్యాయమనీ, ఉద్యోగుల సంఘాల వ్యాయామ్యతమైన కార్యకలాపాలను వ్యవహరించటంలో, సర్కారు ఆమోదించబడిన సిద్ధాంతాలు ఎంతో పరస్పరవ్యతిరేకంగా వున్నదనీగూడా ప్రకటన తెలిపింది ఉద్యోగులకు ప్రత్యక్షంగా సంబంధించిన విషయాలపైన వ్యతిరేకంగావున్న విషయాలపైన, తమ అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కుగూడ లేనట్లయితే సమావేశ స్వాతంత్ర్యాన్ని అవసరం లేనట్లు అవుతుందనీ యీ ప్రకటన తెలిపింది

ఈ సంఘం, తర ప్రశ్నలలో యింకా యీ విధంగా పేర్కొన్నది 'ఆంధ్ర తెలంగాణా ఆఫీసర్లలో వ్యవహరించటంలో ప్రభుత్వం దురదృష్టవశాత్తు వేరు వేరు ప్రమాణాలను అనుసరిస్తున్నదనే భావాన్ని యీ సంఘం దూరంచేయలేకుండా వున్నది ఇందుకు కొన్ని విధానాలను గూడా ఉదహరించగలము. ఉన్నతాధికారులలో వున్న తెలంగాణా అధికారుల, తెలంగాణా ఆఫీసర్లను నమ్మి చేయవలసినదిగాను, లేదా ఆఫీసులవద్ద నిష్క్రమించ వలసినదిగాను బహిరంగంగా ప్రోత్సహించారు 1972 నవంబర్‌లో వర్కింగ్ హెల్త్ శాఖ చీఫ్ ఇంజనీరూ, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు, తెలంగాణా ఉద్యోగుల ఈరేగింపులకు నాయకత్వం వహించినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. 'ఎర్రమంజిల్' ఆవరణలో జరుపబడిన "ఆంధ్రులారా వెళ్లిపండి" ఉద్యమంలో పెద్ద పీఠాధిపతులశాఖ చీఫ్ ఇంజనీరు, పాల్గొంటారు అదే విధంగా 'విద్యుత్ సౌధం'లో జరిగిన 'ఆంధ్రులారా వెళ్లిపండి'' ఉద్యమంలో ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీర్, అకౌంట్స్ చీఫ్ కంట్రోలర్ పాల్గొన్నారు. కాబట్టి ప్రభుత్వం, తెలంగాణా అధికారులపట్ల అనుసరించిన చర్యలను చూసీచూడనట్లు వూరుకుంటూ ఆంధ్ర అధికారులపట్ల వివక్షతా వైఖరిని ప్రదర్శిస్తున్నదనుకు యీ సంఘం ఆశాభంగాన్ని వ్యక్తం చేస్తున్నది.

అధికారులకి ప్రభుత్వ సమస్యల్లో పాలు పంచుకోవడానికి అధికారుల భావాలను ప్రభుత్వం అర్థం చేసుకొని, పరిస్థితి మరింత క్షీణించకుండా వుండే పద్ధతిలో వ్యవహరిస్తుందని యీ సంఘం ఆశిస్తున్నది.

శ్రీ యాదవ్‌ని కలుసుకోలేదు

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 9: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్‌ని తాము కలుసుకోలేదని మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రకటించారు.

శ్రీ యాదవ్‌ని కలుసుకోవాలని తాము కోరటంగాగీ, ఆయన తమను కలుసుకోవటంగానీ జరగలేదని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

శ్రీ యాదవ్‌ని తాము కలుసుకొన్నట్లు వెలువడిన ఒక వార్త ఇండియన్ శ్రీ రెడ్డి ఈ ప్రకటన చేశారు.

'ముల్కీ చట్టంలో సర్దుబాటు ఏవైనా అవసరమయితే చేసుకోవచ్చు'

ప్రజాస్వామ్యంలో తుది మాట అంటూ లేదని

హైదరాబాద్‌గోష్ఠిలో కాంగ్రెస్‌కార్యదర్శి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9: ముల్కీ చట్టంలోకి ఏమన్నా సర్దుబాట్లుచేయటం చేసుకోవచ్చునీ, ప్రజాస్వామ్యంలో తుది మాట అంటూ ఏదీ లేదనీ అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న సాయంత్రం జేసంటేలోని 'గ్రీన్‌రెంట్స్' అతిథి గృహంలో పత్రికలవారితో మాట్లాడుతూ సూచించారు.

మాజీ మంత్రి డా. చెన్నారెడ్డితో తాము టెలిఫోన్‌లో మాట్లాడామనీ, మాజీ మంత్రులు ఏమన్నా చెప్పుకోవలసిం వుంటే ఢిల్లీ వచ్చి ప్రధానమంత్రికి చెప్పుకోవచ్చునీ శ్రీ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పటిష్టంగా ఏని చేయడానికి తాము కాంగ్రెస్ అధ్యక్షులకు సూచనలు సూడా చేయగలమని ఆయన చెప్పారు.

రాజధాని మార్పులనల్ల రు. 40—50 కోట్లు ఆదనం ఖర్చు అవటమే తప్ప దానివల్ల ప్రయోజనం ఉండదని శ్రీయాదవ్ తెలియజేశారు. కొంత మంత్రులను వేసుకోవటంవల్ల పరిస్థితి మెరుగు అవుతుందని భావిస్తున్నారా? అని ప్రశ్నించగా, అది ముఖ్యమంత్రికి సంబంధించిన ప్రశ్న అని శ్రీ యాదవ్ బదులు చెప్పారు. తెలంగాణా రక్షణలు 1974 లో అంతం కావాలని కొందరు కోరా రన్నారు.

ఆంధ్రప్రాంతంలో తమకు అన్యాయం జరుగుతుందనేటువంటి భయాందోళన పుస్తు మాట నిజమనీ, సమైక్యతను కోరేవారు పంచమాత్ర ఏకతవల్ల జరిగే మేళ్లు చెప్పకి పోయినందువల్ల అది జరిగిందనీ శ్రీయాదవ్ యిరికించినందువల్ల, మళ్లీ ఆమెను యీ అన్నారు. శాసన సభ్యులు, పరిస్థితి యధా సంకటంనుంచి తప్పించడానికి కేంద్రబృందం పస్తావిస్తున్నమాట నిజమేనని శ్రీ యాదవ్ చెప్పారు.

విభజనతప్ప దారిలేదు : యాదవుడున్యాయవాదులసూచన

తాము సమైక్యవాదులమనీ, ప్రత్యేక రాష్ట్రం కావాలని న్యాయవాదుల సంఘం తీర్మానం చేసినప్పుడు తాము వ్యతిరేకించ నందీ, ఆంధ్రప్రాంతంలో తిరిగి వచ్చిన విధ ఉద్యమ్ము మేము దారిచేసు— అదేది ప్రజాభిప్రాయంగా వున్నదనీ, తాము అదే పరిష్కార మార్గమని ఆమోదిస్తున్నామనీ, న్యాయవాదులు శ్రీ పి. ఎం. గోపాలరావు, శ్రీ వేదాంతరావు, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌కు సూచించినట్లు శ్రీ గోపాలరావు ఒక ప్రకటన చేశారు.

మొన్న తాము సమైకరణ్టంలో బయలుదేరి గుంటూరు బస్సులో వచ్చే సరికి అక్కడ కర్ఫ్యూ ఉన్నందున బస్సులు ఏవీ నడవటంలేదనీ, గుంటూరు, విజయవాడ పట్నాలో కర్ఫ్యూ వున్నందువల్ల విద్యుత్ సిబ్బంది సమ్మెవల్ల, నీటికి, దీపాలకు ప్రజలు ఎన్నో యిక్కట్లు పడుతున్నారనీ యున తెలిపారు. గుంటూరుజిల్లానుంచి హైదరాబాద్ రావడానికి తమకు 24 గంటలు పట్టిందని శ్రీ గోపాలరావు చెప్పారు.

అసలు నేర్పాటు ఏర్పాట్లు కేంద్ర ప్రభుత్వం చేసి, ఆంధ్ర ప్రాంతలవారు తమ స్వరాష్ట్రంలోనే స్వరాజ్యభావిలోనే వరాయి వారుగా వుండేటట్లు చేసి, ఆంధ్రులు నేర్పాటు కోరుతున్నారని కేంద్ర నాయకులు మందలించడం, ప్రజలకు తీవ్ర ఆగ్రహాన్ని కలుగజేసిందని శ్రీ గోపాలరావు కాంగ్రెస్ కార్యదర్శికి చెప్పారు.

అక్కడ నిరాహారదీక్ష శిబిరాలు చూస్తే అవి స్వారస్యరులవల్ల పడుతున్నవో, స్వచ్ఛందంగా పడుతున్నవో కార్యదర్శి ఒక్కసారి చూచి వస్తే గ్రహించగలరన్నారు.

తమ నివేదికను ఢిల్లీలో ప్రధానమంత్రికీ, కాంగ్రెస్ అధ్యక్షునికీ సమర్పించగలమని శ్రీ యాదవ్ శ్రీ గోపాలరావుకు చెప్పారు.

శ్రీ జి సి. కొండయ్య ప్రకటన

ఆంధ్ర రాష్ట్ర సాధన సమితి కార్యాచరణ సంఘానికి చెందిన శ్రీ జి. సింకొండయ్య ఒక ప్రకటన చేస్తూ, నిర్బంధితులను విడుదల చేసేవరకు ప్రత్యేక రాష్ట్రంవిర్పాటు చేస్తామనేవరకు కేంద్రమంత్రుల బృందంతో సహకరించటమనేది లేదని ఒక ప్రకటన చేశారు.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ రాక సందర్భంలో జరిగినదంతా ఒక ప్రహసనంగా ఆయన వర్ణించారు. కేవలం దమన నీతివల్లనే ప్రజలను ఆపాలో పుంచగలమని అనుకోవడం పొరపాటన్నారు. సహాయ నిరాకరణ, సమ్మెల నిరాకరణ ఉద్యమం కొనసాగుతోందన్నారు.

ప్రజాభిప్రాయాన్ని గుర్తించడానికి బదులు తుపాకీ గుళ్లతో సమాధానం చెప్పడం సమంజసంకాదని తెలిపారు. దవుర్జన్యానికి తలపడిన ఒక శాసనసభ్యుని దండంలతో సత్కరించటం సిగ్గుచేటని తెలిపారు.

నాయకులందరినీ బందీలు చేసినా ఉద్యమాన్ని ఆపలేరని అదే తీవ్రతరం అవుతుందనీ తెలియజేశారు.

1973-74 సంవత్సరమునకు నార్వేజియన్ ప్రభుత్వ ఫెలోషిప్స్

ఈ క్రింద వివరించిన సబ్జక్టులందు 1973—74 సంవత్సరమునకు నార్వేజియన్ ప్రభుత్వమువారి ఫెలోషిప్స్ మంజూరు చేయబడుటకై భారత జాతీయుల నుండియు మరియు సక్కింపారుల నుండియు దరఖాస్తులు దాఖలుచేయ గోరబడుచున్నవి.

స్టడీ / రిసర్చికి చెందిన సబ్జక్టులు

పల్పు మరియు పేపరు టెక్నాలజీ, జియో టెక్నిక్స్, మెరైన్ బయాలజీ మరియు ఫిషరీస్ టెక్నాలజీ.

ఫెలోషిప్స్‌యొక్క సంఖ్య

పైచెప్పు అర్హతలుగల అభ్యర్థులకు నార్వేలో అడ్వాన్స్‌డ్ స్టడీస్ / ట్రెయినింగునకు పనిమిత్తమైన స్కాలర్‌షిప్పులనే నార్వేజియన్ ఏజెన్సీ ఫార్ ఇన్‌టర్నేషనల్ డెవలప్‌మెంటు వారి వద్ద గలవు. ఈ మొత్తం ఫెలోషిప్స్ ప్రవచనమందలి దరఖాస్తుదారులందరికీ యివ్వబడి యున్నవి. అందుచేత ఇండియాకు నిర్దిష్టమైన కోటా కూడా గలదు.

కాలపరిమితి : కోర్సుయొక్క స్వభావము మనుసరించి, కాలపరిమితి పది నెలల నుండి దాదాపు రెండు యేండ్ల వరకు వుండగలదు.

అర్హతలు :

(ఎ) **మెరైన్ బయాలజీలో రిసర్చి ట్రెయినింగునకు** :

(i) లైఫ్ సైన్సులలో యేదైనా ఒక బ్రాంచియందు గాని లేక ఫిజిక్స్ లేక కెమిస్ట్రీ యందు లేక బయాలజీయందు లేక జియోఫిజిక్స్ నందు పి. హెచ్‌డి. డిగ్రీ మరియు ఆయా బ్రాంచికి చెందిన సబ్జక్టునందు రిసర్చి చేయుటలో ఆసక్తిగలదనుటకు తగిన నిదర్శనము.

లేక

లైఫ్ సైన్సులలో యేదైనా ఒక బ్రాంచియందు లేక ఫిజిక్స్, లేక కెమిస్ట్రీ లేక బయాలజీ లేక జియోఫిజిక్సునందు మాస్టర్సు డిగ్రీ మరియు ఇందుకు సంబంధించిన సబ్జక్టునకు చెందిన బ్రాంచిలో కనీసము రెండు యేండ్ల రిసర్చి అనుభవము.

(ii) షిప్స్ బోర్డు అనుభవము కోరదగినది.

(బి) **పేపర్ అండ్ పల్ప్ టెక్నాలజీలో పోస్టు — గ్రాడ్యుయేట్ ట్రెయినింగునకు**

(i) కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ లేక కెమికల్ టెక్నాలజీలో బ్యాచులర్స్ డిగ్రీ మరియు

(ii) పేపరు మిల్లునందు కనీసము రెండు యేండ్ల అనుభవము లేక పేపరు మరియు పల్పునకు సంబంధించిన కెమిస్ట్రీ / టెక్నాలజీయందు రిసర్చి అనుభవము.

(సి) **ఫిషరీస్ టెక్నాలజీయందు పోస్టు-గ్రాడ్యుయేట్ ట్రెయినింగునకు**

(i) ఫిషరీస్ స్పెషలిటీగా జూ ఆలజీలో మాస్టర్స్ డిగ్రీ మరియు

(ii) ఫిషరీస్ టెక్నాలజీలో కనీసము రెండు యేండ్ల టీచింగ్ లేక రిసర్చి అనుభవము.

(డి) **జియో—టెక్నిక్స్‌నందు పోస్టు—డాక్టోరల్ రిసర్చికి**

(i) జియో టెక్నిక్స్‌నందు కనీస అర్హతలు పి. హెచ్‌డి., మరియు దానితో కూడా రెండు యేండ్ల రిసర్చి / ట్రెయినింగ్ / టీచింగు అనుభవము, పై అర్హతలు పొందిన తరువాత పొందియుండవలెను.

(ii) జియో టెక్నిక్స్‌నందు అడ్వాన్సుడ్ స్టడీ/ట్రెయినింగునకు: జియో టెక్నిక్స్‌నందు కనీసము రెండవ తరగతి మాస్టర్సు డిగ్రీ కనీసార్హతగా కలిగివుంటూ, మాస్టర్సు డిగ్రీ తరువాత రిసర్చి / ట్రెయినింగు / టీచింగునందు రెండు యేండ్ల అనుభవము వుండవలెను. మొదటి తరగతి మాస్టర్స్ డిగ్రీ పొందియున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

వయస్సు : అభ్యర్థులు తేది 1973 సెప్టెంబరు 1వ తేదీనాటికి 25 మరియు 40 యేండ్ల వయస్సు మధ్య వుండవలెను.

విలువ : (ఎ) పోస్టు—డాక్టరేట్ రిసర్చికి నెలకు N. Kr. 1700 (దాదాపు రు. 1789—00) స్టిపెండ్, అడ్వాన్సుడ్ స్టడీస్/ట్రెయినింగునకు నెలకు N. Kr. 1550 (దాదాపు రు 1631—00) యివ్వబడును. బ్యాచులర్స్ డిగ్రీ మాత్రము పొందియున్నవారు నెలకు N. Kr. 1350) (దాదాపు రు. 1421—00) యివ్వబడును.

(బి) ఒకయేడాది లేక అంతకు పైబడి వుండవలసియున్న కోర్సులకు మాత్రము: ప్రారంభపు అలవెన్సు N.Kr. 1200 (రు. 1263/—) పుస్తకములు అలవెన్సు (రశీదుమీద యివ్వబడును. N. Kr. 500) సోషల్ ఇన్సూరెన్సు ఫీజు మరియు లంచుపైపుల రాకపోకలకు విమానము ద్వారా ఒక సార్తికి, అతని స్వదేశమునుండి వారేకు, తూరిసు తరగతి యివ్వబడును. దరఖాస్తు ఫారములకు అభ్యర్థనలు అందుకొనుటకు ఆఖరు తేది 1973 జనవరి 27. భర్తీచేసిన దరఖాస్తు ఫారములు అందుకొనబడు ఆఖరు తేది 1973 జనవరి 31.

ఒక్కొక్క కోర్సుకు విడివిడిగా ఒక్కొక్క దరఖాస్తు పంపవలెను. రెండు లేక అంతకంటే ఎక్కువ కోర్సులకు తమయొక్క ప్రిఫరెన్సు క్రమములో ఒకే ఒక దరఖాస్తు ఫారము పంపు సూచిస్తూ పంపినట్లే దరఖాస్తులు అందుకొనబడవు.

నిర్ణీత దరఖాస్తు ఫారములకు మరియు యితర వివరములకు ఒక్కొక్క కోర్సుకు విడివిడిగా మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషియల్ వెల్‌ఫేర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, నెహ్రూ బ్లాక్ నం. 3, రూమ్ నెం: 516—బి, శాస్త్రిభవన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ—1 వారి (వాయ్రా, దానితో కూడా స్టాంపు వేయని స్వంత అడ్రసుగల (23 సెం.మీ. × 10 సెం.మీ.) కవరు జతపర్చి పంపవలెను. మరియు సదరు కవరు మీద "వాట్సీ టయన్ గవర్నమెంటు స్కాలర్స్—1973—74" అని కూడా వ్రాయవలెను.

davp 72/1555

క్రికెట్ చెస్‌కు

బెంగుళూరు నుండి మద్రాసుకు ప్రత్యేకరైలు

మద్రాసు, జనవరి 9.

12 వ తేదీన మద్రాసులో ప్రారంభం కానున్న ప్రపంచ చెస్ట్ మ్యాచ్‌కి వచ్చే అభిమాన ప్రయాణీకుల రద్దీని తగ్గించటానికి 11వ తేదీన బెంగుళూరు నుండి ఒక ప్రత్యేక రైలు మద్రాసు నడపబడుతుంది. ఈ రైలు 11వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బెంగుళూరులో బయలుదేరి రాత్రి 10గంటలకు మద్రాస్ చేరుకుంటుంది.

ఈ రైలు బెంగుళూరు కంటోన్మెంట్, బంగారుపేట, జోలార్‌పేట, దాని సంబాడి, ఆంబూర్, కాట్పాడి, వెలూరోర్, ఆర్కోణం, స్టేషన్‌లలో లగుతుంది. ఈ రైలులో రెండు ఒకటవ తరగతి బోగీలు, నాలుగు మూడవ తరగతి బోగీలు, ఒక డైనింగ్ కారూ వుంటాయి.

క్రికెట్ ఆటగాళ్లకు గెరిల్లాల భీతి : మద్రాసు పోలీసుల జాగ్రత

మద్రాసు, జనవరి 9: మ్యూనిక్ ఒలింపిక్స్‌లో ఇజ్రాయిల్ ఆటగాళ్లపై అరబ్ గెరిల్లాలు దాడిచేసిన పద్ధతితో, మద్రాసు రాబోతున్న ఎమ్. సి. సి. ఇంగ్లండు) ఆటగాళ్లపై, "బ్లాక్ సెప్టెంబర్" సంస్థవారు దాడిచేయ యత్నించ ఏమ్యులే సమాచారం రాష్ట్ర పోలీసులకు చేరింది. లండన్‌లో ఈ సంఘటన చెందిన ఒకరిని అరెస్టు చేసినందుకు ప్రతీకారంగా పై ప్రయత్నం జరుగవచ్చును. అందుచేత వారి రక్షణ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవలసినట్లు ఒక ఉన్నత పోలీసు అధికారి సి. టి. ఐ. కు గురువారం తెలియజేశారు.

మద్రాసులో జనవరి 12వ తేదీ నుంచి భారత్—ఇండోనేషియాకు మూడవ క్రికెట్ టెస్ట్ పోటీ జరుగుతుంది. ఎమ్. సి. సి. జట్టు జనవరి 10వ తేదీన బెంగుళూరు నుంచి మద్రాసు వస్తున్నారు.

6, 7, 8, తేదీలలో బెంగుళూరులో ఎమ్. సి. సి. కి. దక్షిణ మండలంకు జరిగిన క్రికెట్ మ్యాచ్ "డ్రా" అయింది.

నెల్లూరులో ఫుట్‌బాల్ పోటీ

నెల్లూరు, జనవరి 8 : ఇక్కడి సి. ఐ. ఎం. హైస్కూలు గ్రౌండ్‌లో జనవరి ఒకటవ తేదీన జరిగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో నెల్లూరు వై. ఆర్. ఎస్. జట్టు బిట్రగుంట ఎలెవన్ ఫుట్‌బాల్ క్లబ్‌పై 3—0 గోలు లతోవోడించింది. నెల్లూరు జట్టులోని సెంటర్ ఫార్వర్డ్ వి. నారాయణరావు మూడు గోల్స్ కొట్టడం ఒక విశేషం.

అఖిలభారత ఫుట్‌బాల్ శిక్షకుడు శ్రీ జి. ఎం. వెంటయ్య ఒకనెల రోజులుగా నెల్లూరులోని కొన్ని ప్రముఖ ఫుట్‌బాల్ జట్లకు శిక్షణ నిస్తున్నారు.

రాయలసీమలో ఆంధ్ర బంద్

కచ్‌ని సుభిక్షం చేసే చర్యలు

ప్రధానమంత్రి హామీ

గాంధీనగరం, జనవరి 9: దుర్భిక్ష పరిస్థితులవల్ల, ఆర్థికంగా నష్టపడి ఉన్నందువల్ల నిరంతరం బాధలు పడుతున్న కచ్ ప్రజల పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ సానుభూతిని ప్రకటించారు. కచ్ ప్రాంతాన్ని సస్యశ్యామలమైన భూమిగా మార్చడానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

ప్రధాని ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ కచ్ ప్రజలు తమ స్థానిక తరగతి కష్టాలను ఎదుర్కొంటూ మన్నెత్తకుండా, అది పూర్తి కలిగేదని వుదని తెల్పారు. అందువల్ల వారి ప్రస్తుత ఇబ్బందులను తగ్గడంతో పాటు వారు అర్థికంగా వెనుకబడి ఉన్న సమస్యను పరిష్కరించడానికి నిర్మాణాత్మకమైన చర్యలను తీసుకోవడం అవసరమని ఆమె తెల్పారు.

ప్రపంచంలోని అనేక ఎడారి ప్రాంతాలు వర్షపు పోరులుగా మారాయని, అక్కడంగానే కచ్‌ని కూడా వర్షపు పాలంగా మార్చగలమని, ఆ పని ఎలా జరగాలో నిర్ణయించుకోవలసి ఉన్నదని ప్రధాని చెప్పారు. కచ్ ప్రజలు సుఖంగా ఉండాలని అదే ప్రార్థిస్తున్నానని, అందుకు కృషి చేస్తున్నానని ఆమె తెల్పారట. కామ పరిస్థితులను స్వయముగా చూసి తన తరపున, కేంద్ర ప్రభుత్వం తరపున, హామీపత్రం దేశం తరపున పాటు ఆమె చెప్పారు.

రాజస్థాను, మహారాష్ట్ర, మైసూరు, తదితర కన్నడ రాష్ట్ర లలోని దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో నాలుగు రోజులు పర్యటించి ప్రధాని నిన్న సాయంత్రం తిరిగి ఢిల్లీ చేరుకున్నారు.

శ్రీ మదిఅళగన్ రిట్ దరఖాస్తులు

న్యా॥ రామప్రసాదరావు తిరస్కరణలు

మద్రాస్, జనవరి 9: సభాపతిగా తనని తొలగించడంపైన, తొలగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన గెజెటు ప్రకటనపైన శ్రీ మదిఅళగన్ దాఖలు చేసుకున్న రిట్ దరఖాస్తులను వాని ప్రాధాన్యత పురస్కరించుకొని న్యాయమూర్తి శ్రీ రామప్రసాదరావు ప్రధాన న్యాయమూర్తి ముందుకు పంపారు. ప్రధాన న్యాయమూర్తి వాని విచారణకు ఏర్పాటు చేస్తారు.

భారత్‌కు జపాన్ సహాయం: టనాకాతో స్వరణ్ సింగ్ చర్చ

టోకియో, జనవరి 9: భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వేడిక్కడ జపాన్ ప్రధాని శ్రీ తనాకాను కలుసుకొని, భారత పారిశ్రామిక, చమురు పథకాలకు జపాన్ ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు.

గత శనివారంనాడు యిక్కడకు వచ్చిన శ్రీ స్వరణ్‌సింగ్ ఐదురోజులు జపాన్‌లో వుంటారు.

ఫెర్టిలైజర్ కర్మాగారాలు, ఉక్కుమిల్లులు నెలకొల్పడానికి చమురు వనరుల అభివృద్ధికి జపాన్ సహాయం అవసరమని శ్రీ స్వరణ్‌సింగ్ విశద పరిచారు.

భారత విదేశాంగమంత్రి జపాన్ ప్రధానిని భారత్‌కు ఆహ్వానించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఒహిరాను కలుసుకొన్నప్పుడు ఈ సంవత్సరాంతంలోగా చైనా, భారత్‌లు రాయబారులను నియమించుకోవాలని భారత్ అభిలషిస్తున్నట్లు తెలియజేశారు.

చమురు అన్వేషణ

విదేశ సహకారానికి కొత్త పంథాపై ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 9: భూగర్భంలో చమురు అన్వేషణలో విదేశీ సహకారం స్వీకరించడానికి కొత్తగా నిర్ణయం తీసుకోబడ్డట్టు పెట్రోలియం కెమికల్స్‌శాఖ మంత్రి శ్రీ పాచ్. ఆర్ గోఖలే నిన్న విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఐదవ సంవత్సర ప్రణాళికాంతానికి—1978—79 సంవత్సరాంతానికి—క్రూడ్ ఆయిల్ అవసరాలలో 290 లక్షల టన్నుల తరుగు వుండనున్నందున దానిని నివారించేందుకు పై నిర్ణయం తీసుకోబడింది.

జలగర్భంలో చమురు అన్వేషణలో విదేశ సహకారం ఆశించడంలేదని శ్రీ గోఖలే వివరం చేశారు.

బొంబాయి పశ్చిమతీరంవద్ద తల పెట్టబడిన బృహత్పథకం చమురు—సహజవాయువు వ్యవహారాల సంఘం ఆధ్వర్యంలో సాగుతుందని ఆయన వివరించారు.

విదేశ సహకారం సందర్భంగా జపాన్, కెనడా, ఫ్రాన్సు, బ్రిటన్‌లనుంచి వచ్చిన 13 ప్రతిపాదనలపై ఫీజుబిడ్‌నుంచి చర్చలు జరుగుతాయన్నారు.

ఈ కార్యక్రమాలవల్ల లభించే చమురు భారతప్రభుత్వానికే చెందుతుందన్నారు.

భారత్‌లోవున్న మూడు చమురు సంస్థలు (క్రూడ్ ఆయిల్ ధరకు బారెల్‌కు 23.3 సెంట్‌ల (అమెరికా నూనం) వంతున ఈ నెలనుంచి పెంచాలనడం ఏమాత్రం సమంజసంకాదని శ్రీ గోఖలే అన్నారు.

జపాన్‌లోని టయో ఇంజినీరింగ్ సంస్థ సహకారంతో ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ వారు ఐదు ఫెర్టిలైజర్ కర్మాగారాల స్థాపనకు సమర్పించిన పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఆడోని వేరుశనగ, పత్తి మార్కెట్

ఆదోని, జనవరి 8:—

ఈ రోజు ఇక్కడి వేరుశనగ, పత్తి మార్కెట్‌లో దరలు ఈ విధంగా వున్నాయి: [illegible] రు. 48—80

భారత్ ఖాళీ చేసిన పాక్ ప్రాంతాల స్థితి

పాకిస్తాన్ పత్రిక కథనం

న్యూఢిల్లీ, జనవరి 9 : భారత సైన్యాలు ఖాళీ చేసిన పాకిస్తాన్ ప్రాంతాలను శ్రీ భుట్టో ఆహ్వానంపై సందర్శించివచ్చిన శ్రీ కర్జ్ జాన్సన్ (పాకిస్తాన్‌లోని బధిరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ అధికారి) ఒక ప్రకటన చేస్తూ భారతీయులు జరిపిన విధ్వంసం పాకిస్తాన్‌కు బృహత్ సమస్యగా పరిణమిల్లిందని, నిజమైన పునరుద్ధరణకు రెండు సంవత్సరాలు పట్టుతుందని చెప్పినట్లు "పాకిస్తాన్ టైమ్స్" పత్రికలో ప్రకటించబడింది.

భారత దురాక్రమణకు గురైన ప్రాంతాలలో పరిస్థితులు తనను ఆశ్చర్య చకితులను చేసినట్లు ఫస్లామాబాద్‌లోని అర్జెంటీనా రాయబారి ప్రెస్టబర్స్ చెప్పినారట.

కాంగ్రెస్‌తో విలీనంపై బీహార్ పి. ఎస్. పి. పునరాలోచన

పాట్నా, జనవరి 9: కాంగ్రెస్‌లో పార్టీ ప్రాతిపదికపై తాత్కాలికంగా విలీనమైన కిసాన్ ప్రజా సోషలిస్టుపార్టీ ఇప్పుడు ఈ విలీనమై [illegible] కాంగ్రెస్‌వారితో [illegible] సహకారం [illegible] కారణం అని రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ [illegible] ప్రకటించారు.

టాటా కంపెనీ ఉద్యోగుల సమ్మె

గ్రాట్యుయిటీ చెల్లింపు చట్టం

రాష్ట్రప్రభుత్వం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9: గ్రాట్యుయిటీ చెల్లింపు చట్టం 1972 సెప్టెంబరు 16 వ తేదీనుండి అమలులోకి వచ్చిందని, ప్రతి యజమాని ఐదేళ్ల, అంతకుపైన సర్వీసు ఉన్న ఉద్యోగులకు ఏడాది సర్వీసుకు పదిహేను రోజుల వేతనాల చొప్పున గ్రాట్యుయిటీని చెల్లించవలసి ఉన్నదని తెలియజేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఈ చట్టంకింద రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రిసిడర్‌కు సంబంధించినవి మాత్రమేనని, అని గజెట్టుగా 1972 సెప్టెంబరు 16 వ తేదీ నుండి అమలు చేయబడుతున్నాయని ప్రకటన తెల్పింది.

చట్టంలోని ఏడవ సెక్షనుక్రింద రాష్ట్ర ప్రభుత్వం రీజనల్ అసిస్టెంటు లేబర్ కమిషనర్లను అపీలేట్ అధికారులుగాను, [illegible] కాంట్రాక్టు కాంట్రాక్టు కనీసవేతనం [illegible] ఉన్న ప్రాంతాలలో కంట్రోలింగు అథారిటీలుగా నియమించింది.

పలమనేరు, జనవరి 9 : స్థానిక ప్రజా సమితి ఆధ్వర్యాన, విద్యార్థుల నాయకత్వాన, పిలుపునిచ్చిన "బంద్" జయప్రదంగా జరిగింది. అన్ని దుకాణములు హోటల్లు, సినిమా హాళ్లు, ఊరగ ప్రత్యేక వ్యాపారసంస్థలు మూసివేయబడ్డాయి. కేంద్ర పోస్టాఫీసు కూడా మూసివేయబడింది. బస్సులు, లారీలు పూర్తిగా నిలిచిపోయాయి.

కాలేజీలు, శ్రీయం యం.రత్నం నమ్మైక్యతావాది అని అనుకుంటూ పెద్ద విద్యార్థులు "ఘెరావ్" చేయగా, అప్పుడు కొంత అలజడి జరిగింది. ఈ సందర్భముగా బ్రహ్మాండమైన పూరేగింపులో, శ్రీ లోకనాథం, రిజాక్ యితర విద్యార్థుల నాయకత్వాన, శ్రీ యం.యం.రత్నం దిష్టిబొమ్మను పురవీధులగుండా పూరేగించి నిరాహారదీక్ష శిబిరం వద్ద ట్రాకుంకిడ్డునందు కాల్చివేశారు. శ్రీ ఆర్. రాధాకృష్ణన్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో శ్రీ ఆర్.పాండు రంగయ్యనాయుడు, శ్రీ కుప్పరాజు, శ్రీ పరిద రాజులు, శ్రీ కుమారవేలాచారి తదితరులు మాట్లాడారు.

పూతలపట్టు

పూతలపట్టులో ఆంధ్రబంద్ ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరిగింది. చుట్టుపట్ట గ్రామస్తులు వేలాది మంది ఇక్కడకు వచ్చారు. "మహాత్మాగాంధీ" చిత్రపటంతో, నిరాహారదీక్ష శిబిరం నుండి, "జై ఆంధ్ర" పతాకములతో పూతలపట్టు రాజరాజవీధులలో దిక్కులు పిక్కటిల్లేటట్లుగా "జై ఆంధ్ర" నినాదాలు పెద్ద పూరేగింపు జరిగింది. పురప్రముఖులు, వర్తకులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్.జి.వో.లు "జై ఆంధ్ర" పతాకములు ధరించి ఇందులో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ప్రత్యేక "ఆంధ్రరాష్ట్రం" సాధించే వరకు విశ్రమించబోమని "దీక్ష" శిబిరము నందు ప్రతిజ్ఞ చేశారు. పీరకానాని, కాల్పులలో మరణించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారవునంత బహిష్కరించబడి ప్రజాజీవితం స్తంభించిపోయింది.

పూతలపట్టు ప్రత్యేకాంధ్ర కార్యాచరణ సంఘసభ్యులు సమావేశమై ప్రతిరోజు ఒక గ్రామానికి పూరేగి ప్రత్యేక "ఆంధ్ర"రాష్ట్ర వాదాన్ని ప్రచారం చేయాలని కార్యక్రమమును రూపొందించారు. ముఖ్యమంత్రి, రాజీనామా ఇవ్వని మంత్రుల గడ్డిబొమ్మలను మేళ, తాళములతో పూరేగించి కాల్చివేశారు.

తడ

ఆంధ్రబంద్ విజయవంతంగా జరిపారు. పురప్రముఖులు, ఎన్.జి.వో.లు, విద్యార్థులు పెద్ద బహిరంగ సభ జరిపారు. సభలో వక్తలు ముఖ్యమంత్రి వైఖరిని విమర్శించారు. మృత వీరుల పట్ల సానుభూతి సూచకంగా సభవారు రెండు నిముషాలు మౌనం పాటించారు.

రైల్వేస్టేషన్, పోలీసుస్టేషన్, పోస్టాఫీసు, సిండికేట్ బ్యాంకు, హైస్కూలు, ట్రాఫిక్ చెక్‌పోస్టులమీద జై ఆంధ్ర పతాకమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు 10 మంది కార్యకర్తలను అరెస్టుచేశారు. తరువాత వారు బెయిలుమీద విడుదలయ్యారు.

రాయచోటి

రాయచోటి తాలూకా ప్రజాకార్యాచరణ సమితి ఆధ్వర్యములో రాయచోటి పట్టణమున 2వ తేదీన ప్రశాంతముగా సంపూర్ణ బంద్ నిర్వహించబడినది. పోస్టాఫీసులు, బ్యాంకులు, పందుంపాపులు, సినిమాహాళ్లు, కాఫీహోటళ్లు, హోటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఫ్యాక్టరీలు, చివరకు బీడీబంకులు కూడా మూసివేశారు. అవి రకముల రవాణా సౌకర్యములు నిలిపివేయబడినవి. సాయంత్రము 6 గంటలకు పూరేగింపు జరిపారు. రాయచోటి చరిత్రలోనే ఇంత నిర్విఘ్నముగా బంద్ నిర్వహించబడి వుండలేదు.

చంద్రగిరి సమితి టీచర్ల ఊరేగింపు

తిరుపతి, జనవరి 9 : చంద్రగిరి పంచాయతి సమితి ప్రాంతమందలి వివిధ గ్రామముల లోని 250 మంది ఉపాధ్యాయులు, శ్రీయం. సత్యానిరామిరెడ్డి, శ్రీ యం.జయరామిరెడ్డి (చంద్రగిరిసమితి అధ్యక్ష కార్యదర్శులు) శ్రీ పి. పి. పాలురెడ్డి (విద్యావిస్తరణాధికారి) అధ్వర్యమున తిరుపతి పట్టణములో ఈనెల 5వ తేదీన గొప్ప పూరేగింపు జరిపారు. వీరు "జై ఆంధ్ర" బిడ్డీలు ధరించి, ప్రత్యేక ఆంధ్ర

పూతలపట్టులో ఆంధ్రబంద్ ప్రశాంతం

పూతలపట్టులో ఆంధ్రబంద్ ప్రశాంతంగా జరిగింది. పట్టుపట్ట గ్రామస్తులు వేలాది మంది ఇక్కడకు వచ్చారు. "మహాత్మాగాంధీ" చిత్రపటంతో, నిరాహారదీక్ష శిబిరం నుండి, "జై ఆంధ్ర" పతాకములతో పూతలపట్టు రాజరాజవీధులలో దిక్కులు పిక్కటిల్లేటట్లుగా "జై ఆంధ్ర" నినాదాలు పెద్ద పూరేగింపు జరిగింది. పురప్రముఖులు, వర్తకులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్.జి.వో.లు "జై ఆంధ్ర" పతాకములు ధరించి ఇందులో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ప్రత్యేక "ఆంధ్రరాష్ట్రం" సాధించే వరకు విశ్రమించబోమని "దీక్ష" శిబిరము నందు ప్రతిజ్ఞ చేశారు. పీరకానాని, కాల్పులలో మరణించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారవునంత బహిష్కరించబడి ప్రజాజీవితం స్తంభించిపోయింది.

పూతలపట్టు ప్రత్యేకాంధ్ర కార్యాచరణ సంఘసభ్యులు సమావేశమై ప్రతిరోజు ఒక గ్రామానికి పూరేగి ప్రత్యేక "ఆంధ్ర"రాష్ట్ర వాదాన్ని ప్రచారం చేయాలని కార్యక్రమమును రూపొందించారు. ముఖ్యమంత్రి, రాజీనామా ఇవ్వని మంత్రుల గడ్డిబొమ్మలను మేళ, తాళ

21 వ తేదీన తెలంగాణా కాంగ్రెస్ వాదుల మహాసభ

హైదరాబాద్‌లో జరుపాలని సన్నాహ సంఘం నిర్ణయం: వేరాపై పరిష్కారం అని అభిప్రాయ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9 తెలంగాణా కాంగ్రెస్‌వాదుల మహాసభ సన్నాహసంఘం ప్రథమ సమావేశం నిన్న శ్రీ జె. చొక్కారావు నివాసంలో జరిగింది 1973 జనవరి 21 వ తేదీన ఈ మహాసభను హైదరాబాద్‌లో జరపాలని సన్నాహసంఘం నిర్ణయించింది

ప్రత్యేక రాష్ట్రం కోరకు ఆంధ్ర ప్రాంతంలో జరుగుతున్న మహోద్యమం దృష్ట్యా, రాష్ట్ర విభజన తప్ప వేరే పరిష్కారం లేదని సన్నాహసంఘం అభిప్రాయపడింది

పార్లమెంటు మధ్యంతర ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థులకు మహత్తర విజయాన్ని సమకూర్చుటంద్వారా వేర్పాటు ఏడల తాము సముఖులమని తెలంగాణా ప్రజలు స్పష్టంగా ప్రకటించివున్న విషయాన్ని సన్నాహసంఘం గుర్తు చేసింది

అంతేకాక తెలంగాణాప్రాంతానికి చెందిన శాసన సభ్యులందరూ ఇతర కాంగ్రెస్ నాయకులూ ముందుకువచ్చి హైదరాబాదులో జరుపనున్న మహాసభలో పాల్గొని సభాకార్య క్రమాలలోనూ, నిర్ణయాలు చేయటలోనూ వారు తమ పాత్రను నిర్వహించాలని అభ్యర్థించటానికి సన్నాహ సంఘం నిర్ణయించింది

ఈ మహాసభలలో యిదేవిధమైన ఆలోచనా పరిశీలన కాంగ్రెస్ శాసన సభ్యులనూ, పార్లమెంటు సభ్యులనూ, జిల్లాపరిషత్ వైస్‌ప్రెసిడెంట్ నగర అధ్యక్షులనూ, జిల్లా కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులనూ, ఇతర కాంగ్రెస్ వాదులనూ ఆహ్వానించాలని కూడ సన్నాహ సంఘం నిర్ణయించింది



జనవరి 2 ఆంధ్ర బంద్ సందర్భంగా పులివెందులలో జరిగిన పూరేగింపు, బహిరంగసభ దృశ్యాలు.

హైదరాబాద్ నుంచి ఆంధ్ర కుటుంబాల వలస: వార్త ఖండన

హైదరాబాదు జనవరి 9. హైదరాబాదునుంచి ఆంధ్ర కుటుంబాలు పెద్ద ఎత్తున వలసపోతున్నట్లు కడపలోను, ఆంధ్ర ప్రాంతాలలోను ప్రచారం అవుతున్న వదంతులు సరికావనీ, అవి దురుద్దేశ్యంతో చేసే ప్రచారమేనని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఉద్యమం అణచివేతకై ...

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మార్చేందుకు ఢిల్లీ ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రాంతం వారైన శ్రీ వి. కె. రావు స్థానంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందని సీనియర్ ఐ. సి. ఎస్ లేదా ఐ. ఏ. ఎస్. అధికారిని నియమించవలసిందని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని కోరవచ్చునని యిక్కడ అనుకొంటున్నారు

ఆంధ్రప్రదేశ్‌కు చెందని ఐ. సి. ఎస్ లేదా ఐ. ఏ. ఎస్. ఆఫీసర్ అయితేనే వేర్పాటు ఉద్యమాన్ని మరింత కఠినంగా, సమర్థంగా ఎదుర్కొనగలుగుతారన భావం కేంద్ర ప్రభుత్వవర్గాలలో కానవస్తున్నది.

శ్రీ వి. కె. రావు మామూలుగా వచ్చే మార్చి మొదటివారంలో ప్రధాన కార్యదర్శి పదవి నుంచి పదవీవిరమణ చేయవలసి వుంది పదవీవిరమణకు ముందు రిటైర్‌మెంట్‌లో సెలవు తీసుకోవాలని అయన అనుమతి కోరివున్నారు కూడా. అప్పుడు శ్రీ ఎన్ భగవాన్‌దాస్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించవలసిందని ప్రభుత్వం తత్రత్రులు జారీ చేసేటంతటి స్థితికి వెళ్ళింది అయితే శ్రీ భగవాన్‌దాస్ బాధ్యత తీసుకోలేనని శ్రీ వి. కె. రావును సెలవును ప్రభుత్వం నిరాకరించింది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపదవిలో కొనసాగవలసిందని ఆదేశించింది

పిడుగుపాటుకు ఆరుగురి మృతి

సివాన్ జనవరి 9. ఒక్కడికీ నక్సలైట్ వంలోగల రేవూ గ్రామంలో పిడుగుపాటువల ఇద్దరు ఆడపిల్లలతోసహా 6 గురు మరణించారు మరో నలుగురు గాయపడ్డారు.

ఆదివాన కారణంగా ఒక చెట్టుక్రింద తలదాచుకున్న సమయంలో ఈ పిల్లలు పిడుగుపాటుకు గురిఅయ్యారు

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
Sensona-2141-TEB.

వెరుశనగ పండించే వ్యవసాయదారులందరు

పీడలవలన కలిగే నష్టాన్ని ఆపండి.



పైరాన్ని పీల్చే పేనుబంకమీ పైరును నిస్సత్తువ చేస్తుంది. దీనినుండి ఎక్కువ కాలం రక్షణ పొందాలంటే అసలైన సిస్టమిక్ క్రిమి సంహారిణి

మెటాసిస్టాక్స్ వాడండి

పేనుబంక ఇతర చీడ పురుగులను నివారించడానికి

పొలిడాల్ పొడి చల్లండి.

లేదా మిశ్రమపు క్రిమి సంహారిణి

మెటాసిడ్ కాంబి పొడి వాడండి

ఏవైనా మెటాసిస్టాక్స్, పొలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి పొడులను వాటి ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి.

వేరుశనగ పండించే వ్యవసాయదారులు

పొమ్మును పోగొట్టుకోడానికి బదులు వాడండి.

నాణ్యమైన బేయర్ క్రిమి సంహారక మందులు

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

A/202 (760)

నిడమానూరు స్టేషన్ దగ్ధం

హైదరాబాద్, జనవరి 9 విజయవాడ మచిలీపట్నం సెక్షన్‌లోని నిడమానూరు రైల్వేస్టేషన్ ఆదివారంనాటి రాత్రి బాగా ప్రొద్దుపోయిన తరవాత తగులబెట్టబడింది

దాదాపు 50 మందికిపైబడిన సంఖ్యలో ఆందోళనకారులు స్టేషన్‌ను చుట్టుపట్టి, డ్యూటీలోవున్న అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్‌ను బలవంతంగా అక్కడినుండి తొలగించారు ఆ తరువాత స్టేషన్ భవనానికి నిప్పు అంటించారు

ఈ సమాచారం అందిన వెంటనే విజయవాడనుంచి అగ్నిమాపక శకటాలు నిడమానూరుకు ఉరికించబడ్డాయి అగ్నిమాపక దళాలు మంటలన్నీ తీర్చివేశాయికాని అంతకు ముందే స్టేషన్ పూర్తిగా తగులబడిపోయింది

నిడమానూరు రైల్వే కాబిన్ కడ్డ రోజుల క్రితం తగులబెట్టబడింది.

కె. ప్రభాకరరావు ప్రగడ కోటయ్య ప్రభృతుల అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9 కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావుతో సహా మరో 7 గురు ఆంతరంగిక భద్రతా నిర్బంధంక్రింద గత రెండు రోజులలో అరెస్ట్ చేయబడ్డారు

శ్రీ ప్రభాకరరావునూ, మాజీ శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్యనూ, శ్రీ ప్రకాశచంద్ర శతవధానీ మొన్న అరెస్ట్ చేయగా శ్రీ మారెళ్ళ అంకయ్య, శ్రీ ఎన్ నారాయణ, శ్రీ ఎన్ సుభ్భారావు (వీరు ప్రకాశంజిల్లా గిద్దలూరుకు సంబంధించినవారు) లను నిన్న అరెస్ట్ చేశారు

విశాఖపట్నం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కందాల శ్రీనివాసరావు నిన్న అరెస్ట్ చేయబడ్డారు

శ్రీ ఇస్మాయిల్‌తో శ్రీ పి. వి. పేచీ

కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ మార్పు త్వరలో నిర్ణయం: శంకర్‌దయాళ్ వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 9 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుగారికి ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు పడకపోవడంతో అడ్‌హాక్ కమిటీని పునర్నిర్మించవలసిందని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని శ్రీ నరసింహారావు కోరుతూవున్నారు. అయితే ఆంధ్ర నాయకులు కొందరు, ముఖ్యంగా ఢిల్లీలోనివారు అడ్‌హాక్‌కమిటీ పునర్నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు

కొత్త అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు తనతో బాగా సహకరించే వ్యక్తి అయివుండాలని శ్రీ నరసింహారావు కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చెప్పుకొంటూ వచ్చారు

రాష్ట్రపతిపాలన ఆలోచన కాలంలో...

రాష్ట్రపతిపాలనను విధించాలని కేంద్రం ఆలోచిస్తుంటే అడ్‌హాక్ కమిటీని మార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని ఆంధ్ర నాయకులు గట్టిగా చెబుతున్నారు.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ గత రాత్రి విలేకరులతో ఈ సమస్య గురించి ప్రస్తావించారు.

'శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతనుకల ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ భవిష్యత్తుపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబడుతుంది కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ ఇతర విషయాలతోపాటు ఈ వ్యవహారంపై కూడా నాకు నివేదిక సమర్పించబోతున్నారు' అని డాక్టర్ శర్మ అన్నారు

ప్రస్తుతం అడ్‌హాక్ కమిటీ పదవీకాలం గత డిసెంబర్ 10 వ తేదీకే అంతమైంది. ప్రస్తుతం వ్యవస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వర్గంలోకి తీసుకోవలసినవారి జాబితా కొనసాగడానికి గురించి డాక్టర్ శర్మతో ఇప్పటివరకు చర్చించనే లేదని అక్కడ అంటున్నారు

శ్రీ పి వి నరసింహారావు తన మంత్రివర్గంలోకి తీసుకోవలసినవారి జాబితా కొనసాగడానికి గురించి డాక్టర్ శర్మతో ఇప్పటివరకు చర్చించనే లేదని అక్కడ అంటున్నారు



కడపజిల్లా లింగాలలో జనవరి 1.న పూరేగింపు, పోలీసు స్టేషన్‌పై శ్రీ కె. లింగమూర్తిచే జై ఆంధ్ర పతాక ప్రతిష్ఠ జరిగాయి

సినిమా

"నిండు కుటుంబం"లో 7న్నర నిమిషాల పాట

శ్రీతారామాంజనేయ సినీమాస్ నిర్మిస్తున్న "నిండు కుటుంబం" చిత్రంలో 7 న్నర నిమిషాల సేపు వుండే పాటను ఆచార్య ఆత్రేయ వ్రాయగా, రాజేశ్వరరావు స్వరం కూర్చారు "మంచి— చెడు" నృత్య నాటికగా విజయలలితపై గార్గేయుడు సీ సాంబశివరావు చిత్రీకరించారు

చక్కటి కుటుంబ నియమవృత్తం గల్గిన యీ చిత్రానికి మద్దివట్ల నూరి మాటలను, అప్పారావు నాయుడు, అంకిరెడ్డి ఛాయాగ్రహణం రాజేంద్రకుమార్ కళను నిర్వహిస్తున్నారు ముఖ్యపాత్రలను కృష్ణ, జగ్గయ్య, నాగభూషణం, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, రమణ, అంజలీదేవి, విజయలలిత, సంధ్యారాణి, నిర్మల, దుర్గ పోషిస్తున్నారు ఈ చిత్రాన్ని మూల కామకగా అందివ్వాలన్న నిర్మాత అమరా రామసుబ్బారావు సంకల్పం కొలిపెట్టి శివప్రసాద్ యీ చిత్రానికి సహ నిర్మాత ఆంధ్రాలకి శ్రీ కల్యాణి పిక్చర్స్, నైజాంలో పి ఎస్ ఆర్ పిక్చర్స్, సీడెడ్‌లో విజయశ్రీ పిక్చర్స్ విడుదల చేస్తారు.

శ్రీ చంద్రశేఖరశాస్త్రి (పురాణ కాలక్షేపం)

మదరాసు త్యాగరాయనగరులోని శ్రీ లలిత కల్యాణ మండపములో ఈ నెల 15వ తేదీ నుండి 29 వ తేదీ వరకు పురాణిక నిర్వహిస్తారు, శ్రీ రాజోపన్యాస కేసరి శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి, శ్రీ మల్లాదివారి శ్రీ రాజకేసమును యిచారు

న్యాయమూర్తి శ్రీ టి రామప్రసాదరావుచే ప్రారంభింపబడిన పదిహేను రోజుల కార్యక్రమము శ్రీ రామ సట్వాబిషేక మహోత్సవముతో అంతమయినది ఆఖరు రోజున జరిగిన కార్యక్రమములకు పద్మశ్రీ చిత్తూరు వి నాగయ్య అధ్యక్షత వహించారు శ్రీ జంధ్యాల వేంకటసోమయాజులు భక్తులందరికీ స్వాగతం ఇచ్చారు

—శ్రీనివాస్

'మంచివాళ్లకు మంచివాడు' లో కృష్ణ, విజయనిర్మల

'సీతాకోకచిలుక' యీ సంక్రాంతి పండుగను మరింత శోభాయమానముగా చేస్తుంది!

తమిళనాడులోని సాంప్రదాయసిద్ధమైన చేనేత కేంద్రాలలో తయారైన అచ్చమైన పట్టు (సిల్కు), మనోహరమైన మేలుపట్టు వస్త్రములతో! క్రొత్త రకములు, నవీన నేతశాంతిగలవు, పలువిధములైన వస్త్రములు — సంక్రాంతి పండుగకు విశేష ప్రత్యేకాధిక్యతను చేకూర్చును.

ఆనందదాయకమై, పొగడ్తైన కంచీపురము మరియు హృద్యంగమమైన రంగులు గల్గిన 'సీతాకోకచిలుక' రకములతో శోభిల్లు పట్టువస్త్రధారులై బిందైన అంచముతో ఆనందముగా కనులవండువు చేసుకోండి! పాతిలేని మేలి మాలుపట్టులు — ఇంపైనవి, నలు ఆకర్షణీయమైన కళలు గలవి, కుట్టి తయారుగా వున్నవి (రెడీమేడ్) దుస్తులు — పట్టణములోని ప్రతి 'సీతాకోకచిలుక' ప్రదర్శనశాలలోను మీ కొలతకు ఎదురుచూస్తున్నవి.

'కో-ఆప్‌టెక్స్' (చేనేత సంస్థ) 16-1-73 వరకు మీకు ఎంతరమైన 10% (నూటికి పది రూపాయలు) సంక్రాంతి తగ్గింపు రేటుకు (తమిళనాడు ప్రభుత్వం భరించును) యిస్తుంది.

'సీతాకోకచిలుక' చేనేత తయారు!

కో-ఆప్‌టెక్స్ చేనేత వస్త్రాలు

Criterion CO 2839 TE

కార్య సాధకులకు సంతృప్తి

అమోఘమైన రుచితో సిజర్స్ ఎల్లప్పుడూ సంతృప్తినిస్తుంది

అత్యధిక వెల 75 పైసలకు 10 స్థానిక పన్నుల వసూలవుతుంది

P-4147-TEB

ఆంధ్ర ప్రాంతము

1 ఆదోని ఎంపోరియం, డోర్ నెం 301 XVII వార్డు, వోల్డ్ బస్‌స్టాండు ఎదుట, ఆదోని.

2. గుంటూరు ఎంపోరియం, శ్రీనివాస బిల్డింగ్స్, అరండల్‌పేట, గుంటూరు

3 హైదరాబాద్ ఎంపోరియం, 3—3—43 కాచిగూడ, స్టేషన్‌రోడ్, హైదరాబాద్.

4 కర్నూలు ఎంపోరియం, 1/24, మెయిన్‌బజారు, కొక్‌బజార్, కర్నూలు.

5 నాగలాపురం ఎంపోరియం, 7—70, బజారువీధి, నాగలాపురం, నాగరి మార్గం, తిరుపత్తూరు

6. రాజమండ్రి ఎంపోరియం, 9—1—25, వాటర్‌వర్క్స్‌రోడ్, రాజమండ్రి.

7. తెనాలి ఎంపోరియం, 2—1—27 గాంధి చౌక్, మునుస్వామినాయుడు వీధి, తెనాలి.

8. సికింద్రాబాద్ ఎంపోరియం, 4211, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్ ఆర్. ఎస్.

9 తిరుపతి ఎంపోరియం, 11/32, గాంధి రోడ్, తిరుపతి

10 గవర్నరుపేట సేల్సు ఎంపోరియం, నెం. 27-21-14, కాళేశ్వరరావు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2

11 విజయవాడ పార్కు రోడ్ ఎంపోరియం, 10/58, పార్కు రోడ్, (స్టేషన్ రోడ్), విజయవాడ—1.

12 మచిలీపట్నం ఎంపోరియం, 90, పట్టాభి వాగ్కెట్, మచిలీపట్నం

13 విశాఖపట్నం ఎంపోరియం, 25—8—264, మెయిన్ రోడ్, విశాఖపట్నం

14 వరంగల్లు ఎంపోరియం, 8/1050, స్టేషన్ రోడ్, వరంగల్లు

15 చీరాల సేల్సు ఎంపోరియం, ముంతవారి సెంటర్, మెయిన్ రోడ్డు, చీరాల—2

16 నెల్లూరు సేల్సు ఎంపోరియం, నెం 15/569, ట్రంకు రోడ్డు, వినాయక్ సినిమాహాలు ఎదుట, నెల్లూరు

17 గుడివాడ సేల్సు ఎంపోరియం, స్టాల్ నెం.7, జిల్లాపరిషత్ బిల్డింగ్స్, పొన్నూరు తహసీలు రోడ్డు, గుడివాడ.

గంటల పంచాంగం

శ్రీవరీరావి సం. పుష్య శుద్ధ షష్ఠి
1973 జనవరి 10 బుధవారం
శుద్ధ షష్ఠి రా. 12-48, పూర్వాభాద్ర వ. 2-45, వర్జ్యం లే. 12-15 ల 1-50 కు.
1973 జనవరి 11 గురువారం
శుద్ధ సప్తమి రా. 11-41, ఉత్తరాభాద్ర వ. 2-29, వర్జ్యం లే. 2-06 ల 3-39 కు.

శతాబ్ద శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఉదయలేయువి మొదలించిన
సరవర యత్రీయము తన మువంబువకగు దా
పోలుం ... నవి సేయుకునికి
వరాయణుమా వరమ ధర్మవిభుమ్ కొల్వనీ
(మహాభారతము)

శ్రీవరీరావి సం. పుష్య శుద్ధ షష్ఠి
బుధవారం

హైదరాబాదు—ఢిల్లీ

పెట్టుబడిదారుల వర్గాల వారినేత శ్రీ చంద్రజిత్ యాదవ్ ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కాంగ్రెసుపార్టీ కార్యదర్శి ఈ విజ్ఞప్తిని హైదరాబాదునుంచి చేశారు. ప్రస్తుతం కల్లోలం నెలకొని విర్రవీగిన ఆంధ్రప్రాంతంలో, ఈ పరిస్థితి ఏర్పడటానికి కారణం శ్రీ యాదవ్‌పార్టీ నాయకులు ఎవరు రిస్తున్న విధానాలే అంటే అతిశయోక్తికాదు. దీనిని తప్పించి ప్రజల దృష్టిని మరల్చటానికి చూడటం హాస్యాస్పదంగా ఉంటుంది. ఢిల్లీ నుంచే వచ్చిన ఒక ఉన్నత ప్రభుత్వోద్యోగి, శ్రీ గోవిందనారాయణ్ 'ముల్కీ నిబంధన' ఒక ... యర్‌డివిజన్ గుమాస్తా మీద ఏమి ప్రభావం చూపగల'దని అడిగారుట. ఇటువంటి ప్రశ్నకి సమాధానం ఇవ్వటం వ్యర్థప్రయత్నమే అవుతుంది. శ్రీయుతులు యాదవ్, గోవింద వారాయణ్‌ల వంటివారు 'ముల్కీ నిబంధన' ... నని గురించి ముందే కొన్ని నిర్ణయాలకి వచ్చి హైదరాబాదులో కొంతకాలం గడిపి తిరిగి ఢిల్లీకి వెళ్లి పనిచేయటం వలన ప్రయోజనం ఏమీ ఉండదు. ఇటువంటి పరిశీలకులు ఆంధ్ర ప్రాంతాన్ని పర్యటించి అక్కడి పరిస్థితిని స్వయంగా అర్థం చేసుకొనటం అవసరం. కేవలం సమ్మెల, నిరాహారదీక్షల వలననే కాక దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఆంధ్రప్రాంతం నాయకులు కొంత కృషిచెయ్యటం కూడా అవసరం అని కొందరు సూచిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంనుంచి, తెలంగాణా నుంచి కనీసం నూటయాభయి మంది శాసన సభ్యులు ఢిల్లీ వెళ్లి కాంగ్రెసు పార్టీలో సర్వాధికారాలూ కల ప్రధాన మంత్రికి తమ అభిప్రాయాలని స్పష్టంగా తెలియచెయ్యాలని వారు అంటున్నారు. ఈ సూచన ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందో చెప్పటం కష్టం. కాని, మొత్తంమీద ఆంధ్రలో చెలరేగిన సంచలనాన్ని ఆంధ్రప్రాంతం కాంగ్రెసు నాయకులే కొంత ఆలస్యంగా అర్థం చేసుకుని ప్రజాభిప్రాయాన్ని అనుసరించి తమ ధోరణిని మార్చుకున్నారు. కేంద్ర నాయకత్వంలో జ్ఞానోదయం అయ్యే దాకా ఆంధ్ర ప్రాంతంవారు దిన్నో కష్టాలని ఎదుర్కొనవలసి రావచ్చు.

వినఘలం

10—1—1973 బుధవారం
ఈ సం. 1894 పుష్యమాసం 20

సూతన వ్యవహారాలకు

జనవరి 10 బుధవారం— తిథి మంచిది కాదు. మధ్యాహ్నం గం 2—45 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 11 గురువారం — మంచిది.

ప్రయాణాలకు

జనవరి 10 బుధవారం— తిథి మంచిది కాదు. మధ్యాహ్నం గం 2—45 వరకు నక్షత్రం మంచిది కాదు. (పద్మయోగం మంచిది, తరువాత పాపహోరం. (అంబయోగం మంచిది కాదు. 11 గురువారం— తిథి మంచిది. మధ్యాహ్నం గం 2—21 వరకు నక్షత్రం పాపాన్యం. (చత్రయోగం మంచిది) తరువాత మంచిది. (మిత్రయోగం మంచిది

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

మేషం:— కొన్ని వ్యవహారాల్లో మీరు క్రుళువడేవీ, ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. ప్రయాణాలు వాయిదా పడతాయి. అశ్వినీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం:—మీకార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. సంతానానికి శుభ్య సంతోషాలు లభిస్తాయి. కృత్తిక నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిధునం:— అదిశారులవలన ఒకగొడవలేని వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ప్రయోజనంగల సరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం:—ఇదివరకు మీకు అందాల్సిన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత కలిస్తుంది. విసోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. విద్యార్థులు విశేషంగాల్లో మీ కృషి బాగుంటుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది

సింహం:— కొన్ని వ్యవహారాల్లో ప్రయోగ సిద్ధి (ప్రయోజనం మరోకరికి కలుగుతుంది. వృత్తిలో తనవారి విశేషంగా సమ్మతం తగదు. వృతికేతరమైన వార్తలను వింటారు. మఘా నక్షత్ర జాతకులు సంగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మాతవ విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. విలువ వస్తువులు కొంటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

తులా:— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు. మాతవ విషయాలను తెల్సుకొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:— ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వివాద కారక్షేత్రాల్లో పాల్గొంటారు. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

—మహేష్

కర్నూలు ప్రత్యేకాంధ్ర కార్యాచరణ సంఘం సభ్యులు

కర్నూలు, జనవరి 9: కర్నూలు పట్టణ ప్రత్యేకాంధ్ర కార్యాచరణ సంఘానికి సభ్యులుగా ... కొండవీటి ... సమితులయ్యారు: జిల్లా గవర్నమెంటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి, కార్మిక సంఘాల సభ్యుడు, శ్రీ కె. ఇ. నారాయణ, కార్మిక సభ్యుడు శ్రీ పి.రహీం గారూస్, అడ్వకేట్ కుందేటి గోపయ్య, శ్రీ బి. వేణుగోపాలరెడ్డి, శ్రీయుతులు కె. నాగిరెడ్డి, ఎన్. రఘురామిరెడ్డి, పాలాది రామయ్య, కె. వి. గోపాలరావు, కుర్నూల్ బార్ అసోసియేషన్ కార్యదర్శి, కె. సుబ్బారావు, కె. సోమయ్య, కె. బాస్కర్ రెడ్డి, కె. రంగారావు. —(స్వంత)

మనవి

నేటి పరిస్థితులని దృష్టిలో ఉంచుకుని 'నేటి సదువులూ— ఉద్యోగ వకాశాలూ' వ్యాసరచన పోటీ ఫలితాలు వాయిదా వెయ్యటానికి నిశ్చయించుకున్నాము. పోటీ ఫలితాలు ప్రచురణ తేదీ త్వరలో తెలియచెయ్యగలమని ఆశిస్తున్నాము.

సంపాదకుడు.

శ్రీమద్రామాయణము

సుందరకాండ

శ్రీయామిజాల పద్మనాభ స్వామిజీ

ప్రథమ సర్గ

'సోభివత్యాశు తద్వక్తం
విప్రత్య చ మహాజనః
అంతరిక్షే స్థితశ్శ్రీమా
నిదం వచన మబ్రవీత్' 159

'ప్రవిష్టోస్మి హి నా వక్త్రం
దాక్షాయణీ! నమోను తే
గమిష్యే యత్ర వైదేహీ
సత్యశ్చాసీ ద్వర నవ'— 160

మరుననోటిలో వడిగా ప్రవేశించి మహా వేగముతో బయల్దేరి చెక్కచెదరగ శరీర శోభకలవాడై ఆకాశంమీద నిల్చుండి మరునను ఉద్దేశించి మారుతి దాక్షాయణీ! నమస్కారం. నీమాటను పాటించి నోట ప్రవేశించాను. నీవరం ఫలించినట్టే. ఇక సీతాదేవి ఉండే చోటికి వెళ్లుతాను అని అన్నాడు. (ఎక్కడ సీతాదేవిఉంటే అక్కడికే. లంకకే అని నియమంలేదు. ఆమె జాడ తెలుసుకునిగాని తిరిగిరానని మారుతిమాటల ఆంతర్యం ... మరున దక్షవజాపతి కూతురు. 'బుద్ధిమాన్' అని వేసిన విశేషణంవల్ల ఆంజనేయుడు యీమె యెవరో?

ఊహించి తెలుసుకున్నాడు అని అనుకోవాలి. కనుకనే దాక్షాయణీ! అని పిలిచి నమస్కరించాడు.

'తం దృష్ట్వావదనా న్ముక్తం
చంద్రం రాహుముఖా దివ
అబ్రవీ త్సురసాదేవీ
స్వేనరూపేణ వానరమ్' 161

'అర్థసిద్ధ్యై హరిశ్రేష్ఠ!
గచ్ఛ సౌమ్య! యథాసుఖమ్
సమానయస్వ వైదేహీం
రాఘవేణ మహాత్మనా!' 162

రాహువు నోటినుండి చంద్రుడులాగ తన నోటినుండి వెలువడిన హనుమంతుని చూసి దివ్యశక్తిగల సురస విజ్ఞనరూపము ధరించి వానరోత్తమా! నీ పొజన్యానికి సంతోషించాను. సుఖంగా వెళ్లు. పని సాధించుకో; మహానుభావుడైన శ్రీరామునితో సీతాదేవిని కలవుము'— అని ఆశీర్వదించి వట్టు అన్నది. (సురస దైవశక్తి కలది. కనక అమె వాక్కు మారుతి కార్యసాధనకు తిరగుటేని దీవన అవుతూంది.)

'తత్ప్రతీయం హనుమతో
దృష్ట్వాన కర్మ సుదుష్కరం
సాధు సాధ్వితి భూతాని
ప్రశశంసు స్తదా హరిమ్' 163

సురస చేసిన పరీక్షలో నెగ్గిన హనుమంతునిచూసి 'యీ మారుతి దుష్కరమైన పని మరొకటి చేశాడు. అది మూడవది'— అని సర్వప్రాణులూ మేలుమేలని ఎంతో పొగిడాయి.

'స సాగర మవాధృష్య
మత్యోత్య వరుణాలయం
జగామాకాశ మావిశ్య
వేగేన గరుడోపమః' 164

తరువాత వాయుపుత్రుడు గరుత్మంతుడులాగా ఆకాశంమంచి దాట శక్యముకాని సముద్రాన్ని వేగంగా దాటుతూ వెళ్లవారంభించాడు. (ఆకాశముమీద అనాయాసంగా అంత వేగముతో వెళ్లడం గరుత్మంతునకు తప్ప ఇంకెవ్వరికీ సాధ్యంకాదు. ఇప్పుడు మారుతి వెళ్లడంవల్ల 'గరుడోపమః' గరుడునితో సమానుడు' అని ఆదికవి మాటకి భావం)

—సశేషం

సుప్రీంకోర్టు తీర్పు

పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని కొట్టి వేయడంలో ముల్కీ నిబంధనలు తప్పనిసరిగా పునరుద్ధరించబడడానికి దారి తీస్తుందనే అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున వాంచూ పనికి తెలపడం జరిగింది. ముల్కీ నిబంధనలు చెల్లుతాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఈ 18—12—1970 న తేదీన అప్పటి ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రభుత్వ దృష్టిపైన అభిప్రాయాలు, విధానాలపై ఆధారపడివుంది. రాష్ట్ర ప్రభుత్వం ముల్కీ నిబంధనల విషయంలో పూర్వరంగంలో అనుసరిస్తూ వచ్చిన అనుకూల విధానానికి అనుగుణంగా సుప్రీంకోర్టు పూర్తి బెంచి వారిచ్చిన తీర్పుపైన సుప్రీం కోర్టుకు అప్పీలు చేసింది. సుప్రీం కోర్టు 3—10—1972 తేదీన తీర్పునిస్తూ ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత కూడా ముల్కీ నిబంధనల అమల్లో వున్నాయనీ, అవి చట్టసమ్మతమైనవనీ ప్రకటించింది. ఈ తీర్పు రాగానే ముల్కీ నిబంధనల వర్తింపును గురించి అవి అమలులో ఉండే కాలపరిమితిని గురించి రాజధాని నగర ప్రతిపత్తిని గురించి రాష్ట్ర వ్యాప్తంగా వాదోపవాదాలు బయలుదేరాయి. ఒకే రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు మధ్య ముల్కీ నిబంధనలవంటి ప్రతి బంధకాలు ఉండడం వల్ల వివరిక పోట్లాటలు కోరుకులు బలపడి, ఉభయ ప్రాంతాల భావసమైక్యతకు భంగం కలిగే ప్రమాదం ఉంటుందని ఆంధ్ర ప్రాంతంలో పలువురు అభిప్రాయపడుతున్నారు. కనుక సాధ్యమైనంత తొందరలో ఇట్టి ప్రతిబంధకాలను తొలగించాలని కోరడం జరుగుతున్నది.

పైన పేర్కొన్న అంశాల విషయాలను గురించి జరిగిన చర్చలలో తేలిన దేమంటే ముల్కీ నిబంధనల అమలుకు సంబంధించిన కాలపరిమితి ప్రధానమైన కాల నిర్ణయం చేసే సందర్భంలో రిగువ పేర్కొన్న అంశాలు దృష్టిలో పెట్టుకొని పరిశీలన సాగవలసి వుంటుంది.

అ. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని 1974 వరకు అమల్లో వుండేట్లు చేయడం ఇదివరకే జరిగింది. అయితే 1969 లో సుప్రీంకోర్టు తీర్పు కొట్టివేసింది. తత్ఫలితంగా ఈ చట్టం (కేంద్ర తెలంగాణా ప్రాంతానికి సంక్రమించవలసిన రక్షణలు 1974 కు బదులు 1969 లోనే నిలిచి పోయాయి.

ఆ. దీని దృష్ట్యా ముల్కీ నిబంధనలను 1974 తరువాత ఎలాగో మూడు సంవత్సరాల వరకు అమల్లో ఉంచడం యుక్తియుక్తమవుతుంది.

[సశేషం]

మజ్జిగ తుంసీదాసు

సమస్య అని. ఈ కాలపరిమితి స్వల్పంగా పున్నట్లయితే, ముల్కీ నిబంధనలు ఉద్యోగాలకు వర్తించాలి. ఏ భాగంలో నర్తించారో అన్న ప్రశ్నలకు సమాధానం దొరకనంతో పెద్ద లడ్డంకులేమీ ఉండవు.

పాఠకులలేఖలు

ఇంకా ఆంధ్రప్రజలను మంత్రులబృందం పర్యటనలలో చల్లార్చాలని చూడటం ఎంతో వింతగావుంది. ఇంకా పరిస్థితి కీటింకక ముందే ప్రధాని మేల్కొని రాష్ట్ర విభజనకు సమాయత్తం అవడం అటువారికీ, ఇటు ఆంధ్ర, తెలంగాణా ప్రజలకూనూ ఎంతో శ్రేయస్కరం.

కొత్త నర ... బారుమూరి శివరామిరెడ్డి,

న్యాయసమ్మతం

అర్యా ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుచున్న సత్యాగ్రహం న్యాయసమ్మతమగా, ధర్మసమ్మతమైనదని నా అభిప్రాయం. తెలంగాణా ఒక ఉపరాష్ట్రంగా ఉనాలనే వితండ వాదులకు ప్రత్యేక తెలంగాణా వాదులకుకూడా ఒక ప్రత్యేకరాష్ట్రం ఏర్పడినప్పుడేనారి సమత్వలను వాగు పరిష్కరించుకోగలడం సాధ్యం. ఆవుతుంది. సంస్కృతిపరంగా ఆంధ్రులు, తెలంగాణా వారు అన్నదమ్ముల వంటివారే అయినా అన్నదమ్ముల మధ్య పుండువలసిన ఐకమత్యం గాని, సదవగాహనగాని కొనరాడం లేదు అటువంటి పరిస్థితిలో అన్నదమ్ములు విడిపోవడం ఒక్కటే వస్తుత పరిస్థితుల్లో పరిష్కార మార్గంగా కాన వస్తున్నది. పరిపాలన సంబంధమైన యిబ్బందులేమైనా పుండవచ్చును. అంత మాత్రాన చేటిపరకు జరిగిన దారుణమైన సంఘటనలు వివేకపూర్వకమైన వని ఏ ఒక్కరూ పేర్కొనలేదు. మరణాలకు కూడా దారి తీసిన సంఘటనలు చాలా చాలా విచారకరమైనవి. సమైక్యతా వాదులకు హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలే ఆకర్షిస్తున్నవిగాని, అన్నదమ్ములైన నాలు సమాలోచనం చేయలేకపోయిన పరిస్థితులు వారు అర్థంచేసుకో నేందుకు ప్రయత్నాలు చేయటంలో ఆంధ్రులకు సహకరించాలి. ఆంధ్ర ప్రదేశ్ రాజధానిని ఎక్కడ నెలకొల్పుకోవడమనే ఒక పెద్ద సమస్య కాదు. ప్రత్యేక రాష్ట్రవాదులైన కాంగ్రెసు మంత్రులు, శాసనసభ్యులు పనిచేసిన మా నేతలు, నారంతా సామ్యవాదులూ, ఆంధ్ర జాతి అభ్యున్నతిని కోరే వారైనప్పుడు కేంద్రం యిక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా నా దృఢ విశ్వాసం

(సేవాపేట). గారు క్రాంతికుమార్.

అధికారంలేని ఇందిరాగాంధీ

అర్యా, 'ముల్కీ' అనే దాన్ని పైజాబ్ నవాబు ప్రవేశ పెట్టాడని అంటున్నారు. ముల్కీని ప్రవేశ పెట్టిన నవాబు యిప్పుడు ఎక్కడ వున్నాడా? అయితే తెలంగాణా + ఆంధ్ర స్టేట్‌ను పరిపాలించేదెవరు? ఇందిరాగాంధా? పి. వి. నరసింహారావా? నవాబా?

ముల్కీని బలవంతంగా ప్రవేశపెట్టబోని సభ్యుడు ప్రవేశ కర్త నవాబు గనుక వేతుగాదానికి పరిపాలకులు నవాబే! పంచే సారగా ఈ విషయం పి. వి. నరసింహారావుకి తాదా తెలుసునుకు ... ఎందుకంటే— పి. వి. ఏ ముఖ్యమంత్రి పదవికి దాదాపే కన్న సాహిత్య చేత్తని, చదువుకున్న పట్టభద్రుడుని మరిసిపోయిన ఆంధ్రులలో నేనూ ఒకడ్ని. సాహిత్యకారుడు ముల్కీ యెంతటి మాతయో తెలియనిది కాదు. 'ముల్కీ' నవాబు కాలం నాటిది ఆ నాటిదాన్ని ప్రస్తుతం అమలు పరుచడానికి నవాబుల్లా వూహించుకోగా ఆంధ్రులకు హీనమయిన స్థానం వున్నదని తెలుపకోవడానికి చదువులో డిగ్రీలో అవసరం లేదు.

రాజ భరణాలను రద్దుజేసి ఉక్కుమనిషనిపించుకున్న ... ఇందిరాగాంధి ముల్కీలి యెందుకు రద్దుచేయలేక పోతుంది?!

ముల్కీరూల్సుకు చట్టాలు, ఒప్పందాలు పుంటే, రాజ్యాంగాన్నే మార్చి యేవి లేని అధికారాలు చేపట్టడానికి అమెకు ఏ చట్టాలు, ఒప్పందాలు అవకాశమిస్తాయి?

మీ సంస్కరణలను అమలుపెట్టి సర్వ భవుమురా నమిపించుకున్న ఇందిరాగాంధి "ముల్కీరూల్సు రద్దును", చేయలేకపోవడంలో గల సర్వం యేటిమిటి? ధైర్యం లేదా? అధికారం లేదా?

ముల్కీ మూలంగా ప్రాంతీయ విచ్ఛేదాలు చెలరేగుతాయని, అందు మూలంగా ఆంధ్రులు అమెరికన్ల దృష్టిలో నీగ్రోలలా భావించబడతారని ఇందిరాగాంధికి తెలియని విషయం కాదే! మరి యెందుకామె ముల్కీని పట్టుకుని వ్రేలాడడం...?? అమెగారు వ్రేలాడంతోపాటు పి. వి. న. వ్రేలాడడం విడ్డూరం.

పి. వి. న. పదివిన వాడు. ముల్కీ మూలంగా జరిగేమోసం వూహించగల్గిన వాడు. పైపెచ్చు ఇందిరమ్మతో ముఖాముఖిగా చెప్పగల్గిన వాడుమూ! అవును. తెగ తెగలో చేరుతూంది గనుక చేరిపోయాడు.

ఎంతో ఫ్యయ, ప్రయాసలకోర్చి బంగ్లాదేశ్‌ను సృష్టించి లుచ్చిన ప్రపంచ మార్గదర్శకురాలైన ఇందిరా ప్రియదర్శినిగారు ఆంధ్ర స్టేట్ యిస్తడంలో గల వ్యయ ప్రయాస లక్కలోకి వస్తాయా?

ముల్కీని గడ్డలేయటానికి అధికారం లేని ఇందిరాగాంధి చెప్పినట్టు, వుండడానికి ఆంధ్రులు అంధులు కారు.

ముల్కీని రద్దుజేసి అధికారాలు, ధనం, పలుకుబడి, కీర్తి, ప్రతిష్ఠలుండి ఇందిరమ్మగారు చూపాలి గాని బంగ్లాదేశ్ ప్రజల మీదకు పజ్జాంభించినట్టు ఆంధ్రుల మీదకు విరుచుకు పడడం సామర్థ్యం కాదు. సబబూకాదు. ఆంధ్రులు గోదావరి నదీ ప్రవాహంలా పుప్పొంగివున్న సమయం. ప్రవాహంలో ప్రతి ఆంధ్రుని నెత్తురు వరవళ్లు (తొక్కుతూ ప్రవహిస్తూంది. నెత్తురుకు సాటివచ్చి రాజకీయం లేదు. అదే నెత్తురు లేనివో శవమే లేదు.

(తిరుపతి) శాస్త్రి శివరామ్.

ఆకాశవాణి

అర్యా గత వారంలోనాలా ఆకాశవాణి ప్రసారాలు రాత్రి 7—45 ని. 'ఇష్టాగోష్ఠి' అనే కార్యక్రమమును ప్రసారము చేస్తున్నది. ఈ కార్యక్రమము ప్రత్యేక 'ఆంధ్ర' ఉద్యమాన్ని ... ...



నెల్లూరులో సి. ఆర్. పి. కాల్పుల్లో తుపాకి గుళ్ళవల్ల గాయపడిన మరికొందరు (1) మహబూబ్ బాషా, (2) పిచ్చా రాజమోహనరావు (3) కామ్యూల్ (4) మీరా మొహిద్దీన్.

మైదుకూరు పోలీస్ స్టేషన్ పై జై ఆంధ్ర పతాక ప్రతిష్ఠ

మైదుకూరు, జనవరి 9: ఇక్కడ ఆంధ్ర జయప్రదంగా జరిగింది. బదుపేం మంది జై ఆంధ్ర పతాకాలతో, పెద్ద వూరేగింపు జరిపారు. వూరేగింపు వారు పోలీసు స్టేషన్ పై జై ఆంధ్ర పతాకమును ఎగుర వేశారు. పోలీసులు వారు ప్రజా పరిషత్ కార్యదర్శి శ్రీ గుంటి సుబ్బరాయుడు సంచాలకుడు లక్ష్మీపతి శ్రీ పెద్దిరెడ్డి, గ్రామోద్యోగులు స్వాతంత్ర్య మూర్తి శ్రీ కొనం వీరి, ఉపాధ్యాయులు వారు శ్రీ వోబులరెడ్డి, ఎన్. జి. వో. శ్రీ పంజీవరాయుడు, శ్రీ శేషారెడ్డి, శ్రీ వోబుల శ్రీ వెంకటసుబ్బయ్య గార్లను పోలీసు అధికారులు అరెస్టు చేసి తరువాత విడిచిపెట్టారు.

ఆతరువాత జరిగిన బహిరంగసభలో మాజీ మంత్రి శ్రీ బసిరెడ్డి మాట్లాడుతూ త్వరలో విజయవాడలో జరిగే సమావేశంలో భవిష్యత్ కార్యక్రమం రూపొందించ బడుతుందన్నారు.

సభకు శ్రీ డి. అంకయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గుంటి సుబ్బరాయుడు, బి. పి. పెద్దిరెడ్డి, కృష్ణమోహన్ ప్రసంగించారు.

యాకూరులో ప్రత్యేక రాష్ట్రోద్యమం

యాకూరు, జనవరి 9: ఆళ్ళగడ్డ తాలూకా యాకూరు గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ యం. వి. తిమ్మారెడ్డి అధ్యక్షతన 4వ తేదీ నుంచి గ్రామములో కొందరు ప్రముఖులు ముల్కీ నిబంధనకు వ్యతిరేకంగా, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రానికి పాటుపడుతూ రిలే నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈ నిరాహార దీక్ష శిబిరానికి శ్రీ యం. వి. తిమ్మారెడ్డి ప్రారంభోత్సవము చేయగా శ్రీ పెద్దపాపిరెడ్డి అరోజు నిరాహారదీక్ష జరిపారు. శ్రీ యం. వి. తిమ్మారెడ్డి పూర్వముఖ్యమంత్రి పైన శ్రీ యోరాశి తిరిపెంరెడ్డి ఎలిమెంటరీ పాఠశాలాభవనంపైన "జై ఆంధ్రా" పతాకాన్ని ఎగురవేశారు. 4వ తేదీన యాకూరు చరిత్రలో కనీవినీ ఎరుగని పూరేగింపు జరిగినది. ఆబాలగోపాలము జై ఆంధ్రా, ఆంధ్రా వర్ధిల్లాలి, బి. వి. సుబ్బారెడ్డికి జై ముల్కీ డౌన్ డౌన్ వి. వి. డౌన్ డౌన్, ఇందిరా డౌన్ డౌన్ నినాదాలతో పూరేగింపులో పాల్గొన్నారు.

మదనపల్లెలో నిరాహార దీక్షలు

మదనపల్లె, జనవరి 9. ఆంధ్రోద్యమ కార్యాచరణ సంఘమువారు యిక్కడ సబ్-కలెక్టరు లక్ష్మీనువద్ద, దేవాలయం వద్ద నిర్వహిస్తున్న రెండు శిబిరాలలో యానాంతేపు లేదేన, వాల్మీ లేదేన ప్రజలవారు రిలే నిరాహార దీక్షలు జరిపారు: పి. ఎ. పాండురంగం జె. వి. రావు, టి. కె. మురళీధర్, పి. వంగయ్య, జి. రఘువర్మ, బి. రెడ్డెప్ప, ఆర్. ఉజ్జయిదేవి, ఎస్. శోభ, వై. ఉజ్జయినమ్మ, జి. కోటిలింగ కళావతి, పి. హెచ్. ఉమారాణి, జి. ప్లోరెన్సు జయకుమారి, బి. ఎల్. వసంత ఆర్. రాధారాణి, శుంతకమణి, కె. విశ్వనాథ్ గుప్త, కె. అమ్మనారాయణ శెట్టి, జి. కృష్ణప్ప, డి. వెంకట్రమణ, ఎస్. ప్రభాకర్, జి. వెంకట్రమణ, టి. కుంద్ర, మురారి, ఎ. మారుతి శాస్త్రి, పి. నాగరాజు, టి. ఎం. కృష్ణ, ఎస్. రెడ్డప్ప, కె. బాబూరావు, కె. భాగ్యలక్ష్మి, ఎస్. సుధారాణి, సి. పి. ఇంద్రాణి, పి. ఎం. స్వర్ణలత, సంపత్‌కుమార్.

ఆలూరులో నిరాహార దీక్షలు

ఆదోని, జనవరి 9 [illegible] కార్యాచరణ సమితి పిలుపుమేరకు ప్రత్యేక రాష్ట్రమును కోరుతూ యస్. టి. [illegible] వారు దాక్షారు, లాయర్లు, వర్తకులు నిరవధిక నిరాహార దీక్షలు 1వ తేదీ నుంచి ప్రారంభించారు. స్థానిక యస్. జి. ఒ. వారుమరు శ్రీ యం. దేవేంద్రయ్య, శ్రీ వి. బి. రామకృష్ణరావు బర్రలపేను ఇతర నాయకుల నిర్బంధమును గురించి వారు ఒక ప్రకటన చేశారు.

ఆదోని న్యాయవాదులు శ్రీ యస్. శివరాజ్ సింగ్ అధ్యక్షతన సమావేశమై, 10 వరకు కోర్టులను బహిష్కరించాలని తీర్మానించారు. అందరూ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. (స్వ. వి.)

కడపలో నిరాహారదీక్షలు

కడప, జనవరి 9: కడప పట్టణంలోని సమైక్య పర్యానికి చెందిన న్యాయవాదులు ప్రముఖ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు, గౌరవ కుటుంబీకులు స్త్రీలు, ప్రతిదినం అంచలవారీగా నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు. డిసెంబర్ 1 నుండి సర్వ శ్రీ యం. కోదండరామన్, బి. శంకరయ్య, యం. సోందలరావు, ఆర్. వి. సంపతి, కె. యస్. రవి, (అందరూ సమైక్య కళాశాల ఉపాధ్యాయులు) మరియు న్యాయవాదులు సర్వ శ్రీ కె. జ్వాలా నరసింహులు యస్. వి. రాజేంద్రగుప్త, అడ్వకేటు గుమాస్తా శ్రీ జి. వెంకట్‌రెడ్డి, సర్వశ్రీ అంతటి నరసింహం, వి. సుబ్బారెడ్డి, యల్. గోవిందరెడ్డి సి. చెన్నారెడ్డి, యువజన సంఘసభ్యులు సర్వశ్రీ పి. శివరామిరెడ్డి, బి. నరసింహులు పి. ఆనందరెడ్డి, వై. వి. శేషిరెడ్డి, కె. హరవర్ధన రెడ్డి, యస్. పరేశ్వరరెడ్డి, న్యాయవాదులు సర్వశ్రీ పి. శీతారామయ్య, వి. సుబ్రహ్మణ్యం, పి. తిరుపేంచెట్టి, అడ్వకేటు గుమాస్తా శ్రీ వై. బి. వి. సుబ్బరాయుడు, కుమారి సుజాత, చి. దాదాక్షుమ్మ జి. వి. ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు సర్వశ్రీ జి. వి. రమణ, పి. సుబ్బరాయుడు, సి. యల్. వెంకట సుబ్బారావు, చం. వి. శేషయ్య, జి. వారయణరెడ్డి, న్యాయవాదులు సర్వశ్రీ జయరామిరెడి, యల్. రామచంద్రారెడ్డి పి. రాజారెడ్డి, అడ్వకేటు గుమాస్తా శ్రీ యస్. యం భాషి, విద్యార్థి ప్రతినిధులు చిరంజీవులు యస్. పి. చైతన్య ఆనందరెడ్డి యస్. వాగీశ్వరరావు, టి. వెంకటకృష్ణ, బి. మురళి రవీంద్రనాథ్ రెడ్డి, కళాశాల ఉద్యోగులు సర్వశ్రీ పి. వి. రమణ, జి. ఇమాం సాహెబ్, షేక్ పాష్‌జాన్, యస్. యం. పి. కాద్రీ వి. సుబ్బరాయచెట్టి, న్యాయవాదులు సర్వశ్రీ కె. రామమూర్తి, టి. వి. శ్రీనివాసమూర్తి, అడ్వకేటు గుమాస్తా, శ్రీ అప్పిరెడ్డి మహిళామణులు వి. విమలాదేవి, శ్రీమతి బి. వై. దాసు, యస్. కుసుమకుమారి, కుమారి జి. పద్మజ, శ్రీమతి దేవరమ్మ, విద్యార్థి ప్రతినిధులు కె. రమేష్‌రెడ్డి, జె. సుబ్బారావు, విజయకుమార్, కె. రామదాసు, కె. నాగభూషణం, కళాశాల అధ్యాపకులు సర్వశ్రీ పి. భరతశర్మ, జె. హనుమన్నాస్త్రి, యస్. యం. వెంకట్ భాషా, యం. కె. జేమ్, వై. హరిరామమూర్తి, యస్. రామకృష్ణారెడ్డి, యస్. మురళీధర్, యస్. చెన్నారెడ్డి, న్యాయవాదులు సర్వశ్రీ పి. సర్వజ్ఞాచారి, యస్. రఘునాథరెడ్డి, అడ్వకేటు గుమాస్తా యస్. వెంకటరమణ మరియు కుమారి డి. కళావతి, వై. సుశీల, పి. విజయ ఆర్. రాధ, విద్యార్థి ప్రతినిధులు పి. యస్. ఆర్. ప్రభా, యస్. పిలాన్ మొహిద్దీన్ భాషా, యస్. అన్వర్, డి. మాలిక్ భాషా, వి. చిన్న చిద్దన్న, యు. వెంకటసుబ్బయ్య, యస్. విద్యాసాగర్ రెడ్డి, ఆర్. ప్రతాప్ రెడ్డి, వై. జె. ప్రసాద్ యూనాటి వరకు వరుస క్రమంగా అంచల వారీగా నిరాహార దీక్ష కొనసాగించారు.

కర్నూలు, జనవరి 9: ఆళ్లగడ్డలో లయన్స్ క్లబ్‌కు శ్రీ పి. ఎల్. నారాయణరావు మొదటి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యం శ్రీ యు. ఆర్. విద్దేశ్ ప్రసంగించారు. శ్రీ కె. రామలింగారెడ్డి ఉపాధ్యక్షుడగాను, శ్రీ పి. ఆర్. మోహన్ నటరాజ కార్యదర్శిగాను ఎన్నికైనారు. (స్వ. వి.)

నెల్లూరులో శ్రీ ఆవం వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.) ఎంటిపిడ్ సంఘటనలో గాయపడిన లాయరు శ్రీ పి. వి. నరసింహం. శ్రీ వెంకటరెడ్డే తమపై చేయి చేసుకున్నట్టు శ్రీ నరసింహం పోలీసులకు పిర్యాదు చేశారు.

కుష్ఠు ఆస్పత్రుల్లో పనిచేసే వారికి కుష్ఠ భత్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని కుష్ఠు విభాగంలో పనిచేసే ఉద్యోగులకు నెలసరి కుష్ఠు భత్యాన్ని మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ భత్యం లభించేవారు: నాన్‌మెడికల్ సూపర్వైజర్లకు ఏభై రూపాయిలు, ఫిజియోథెరపీ టెక్నీషియన్‌కు ఏభై రూపాయిలు, నాన్ మెడికల్ అసిస్టెంట్లకు ఇరవై రూపాయిలు, రేడియోగ్రాఫర్ టెక్నీషియన్‌కు ఇరవై రూపాయిలు లభిస్తాయి.

సంఘం ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రీ హిదాయత్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. హరినాథ్‌రావు, కార్యదర్శి శ్రీ అమర్‌నాథ్ ఆరోగ్యమంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం ఆలీ అన్సారీకి ధన్యవాదాలు తెల్పారు.

నిరాధార ఆరోపణలకు కినిసి మైసూరు హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా

బెంగుళూరు, జనవరి 9: మైసూరు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ దారాన్ ఎలాంటి భద్రత తమ పదవులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చినా 7వ తేదీన రాష్ట్రపతికి రాజీనామాలేఖను పంపారు.

శ్రీ దారాన్ సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేయగలరని అనుకుంటున్నారు.

అయన తండ్రి (మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ బి. ఎస్. దారాన్) పనుక ఒడిపోతుంతో కలసి పదవి వదిలివెళ్ళి ఇటీవల రాష్ట్ర శాసనసభలో ఆరోపణ వచ్చినప్పుడు తత్ఫలం బంధ పంత్రత ఆ ఆరోపణను ఖండించలేదని శ్రీ దారాన్ తన రాజీనామా లేఖలో పిర్యాదు చేసినట్లు తెలుస్తున్నారు. నిరాధారమైన ఆరోపణలను సరిదిద్దకపోతే పలుకుబడి ద్వారా ఉన్నత న్యాయపదవులకు నియామకాలు జరుగుతున్నాయనే అభిప్రాయం సామాన్యులకు కలుగుతుందని ఆయన తెల్పారు. తాను అలంకరించిన పదవి పట్ల గౌరవాన్ని ఉంచితాను ఈ నిరాధార ఆరోపణలను చేసిన వారిని ఆ ఆరోపణలను నిరూపించమని సవాలు చేస్తూ కాని, ఆరోపణలను ఖండిస్తూ కాని ప్రకటనలను చేయలేకపోయామని ఆయన తెలియ చేశారు. న్యాయమూర్తులకు పాయ ఐడి వారిని రక్షించగల స్థితిలో వారు ఆ పని చేయకపోతే న్యాయమూర్తులు నిస్సహాయ స్థితిలో ఉంచారని ఆయన తెల్పారు. తనకు అటువంటి స్థితిలో ఉండటం ఇష్టంలేక రాజీనామా ఇస్తున్నానని ఆయన తెలియ చేశారు.

అదీనాక ఇప్పుడు తగినంత పని లేదని, అందువల్ల తాను అదనపు న్యాయమూర్తిగా కొనసాగడం భావ్యంకాదని భావిస్తున్నానని ఆయన తెల్పారు.

ఫారెస్ట్ రేంజర్ల సమ్మె

రాజమండ్రి, జనవరి 9: ఆంధ్ర ప్రాంతంలోని ఫారెస్ట్ రేంజర్ల సంఘం నిన్న ఒక్కడ సమావేశమై ప్రత్యేకాంధ్రను కోరుతున్న రాష్ట్ర నాన్‌గజిటెడ్ ఆఫీసర్ల కోర్కెకు మద్దతుగా 10వ తేదీనుండి సమ్మె జరపడానికి నిశ్చయించింది. (స్వ. వి.)

జలంధర్ పత్రికల సిబ్బంది సమ్మె విరమణ

జలంధర్, జనవరి 9: పన్నెండు స్థానిక వార్తాపత్రికలలో పనిచేసేవారు తమ తగాదా పరిష్కారార్థం సమ్మెకు పిలుపునిచ్చిన కమ్యూనిస్టు పక్షపాత సమ్మెను విరమించారు. ఈ సమ్మెం 49 రోజులు సమ్మె జరిగింది.

తమ నేతలపై 25 శాతం తాత్కాలిక సహాయం నివ్వాలని వారు కోరుతున్నారు.

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు
డా. రాయ్
Govt. Regd. [illegible]
స్పెషలిస్ట్
(గుప్త రోగ నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ. 8—1, సా. 4—9.30
రాయ్ మెడికల్ హోల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3.
ఫోన్: 74658.

ఎప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని గుర్తించి ప్రత్యేకాంధ్రను ఏర్పాటు చేయక తప్పదు

తెలంగాణాపట్ల కేంద్రానికి మొదటినుంచీ పక్షపాతమేనని శ్రీ బి. వి. విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: ప్రత్యేక ఆంధ్ర ఏర్పడేవరకు మళ్ళీ హైదరాబాదులో తాము అడుగుపెట్టబోవడంలేదని, ఎల్లుండి ఇక్కడి నుంచి బయల్దేరి ఆంధ్ర ప్రాంతానికి వెడుతున్నామని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘాధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇవాళ మధ్యాహ్నము బేగంపేటలోని శాంతి నిలయంలో పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ చెప్పారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఎల్లుండి ఇక్కడి నుంచి బయల్దేరి విమానంలో విజయవాడ వెళ్ళి, అక్కడి నుంచి కారులో రాజమహేంద్రవరంలో జరిగే పౌరహక్కుల రక్షణ సంఘం సమావేశానికి హాజరవుతారు.

అదే రోజు బయల్దేరి 12వ తేదీన గుంటూరులో జరిగే కాంగ్రెసు కార్యాచరణ సంఘ కార్యవర్గ సమావేశానికి రైల్లో వెడతారు.

తిరుపతి సభల నుంచి వచ్చాక అస్వస్థులుగా ఉన్న శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇప్పుడే కోలుకుంటున్నారు. అయినప్పటికీ రోజురోజుకు ఆంధ్రలో జరుగుతున్నదాల్పులు, ఉద్ధృతమవుతున్న ప్రజా ఉద్యమాన్ని గురించి ఆయన ఇలా అన్నారు: అమాయకులైన వారు కొందరు ఈ పోలీసు కాల్పులకు బలిఅవడం విచారకరం. శ్రీ యాదవ్ సన్నబియమవున్నారన్న వార్త సరికాదు. నేను అస్వస్థునిగా ఉన్నప్పుడు ఆయన నా దగ్గరకు వస్తాడని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ చెప్పారు. కాని ఆయన రాలేదు. కేంద్ర మంత్రుల బృందం గూడా ఇక్కడకు వచ్చి ఏమి చేయదలిచారో వారికే తెలియాలి. వారి రాకకు పూర్వం కేంద్ర రిజర్వు పోలీసు దళాన్ని ఇక్కడినుంచి ఉపసంహరించుకోవాలి. జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ సంఘాన్ని నియమించాలి. నిర్బంధంలో ఉన్న ప్రత్యేక ఆంధ్ర ఉద్యమవాదు లందరినీ కారాగారాల నుంచి విముక్తి చేయాలి. ప్రజాభిప్రాయాన్ని మన్నిస్తామని ప్రకటన చెయ్యాలి.

"గుంటూరులో కార్యాచరణ సంఘం కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది. పన్ను నిరాకరణ ఉద్యమం ఆంధ్రలో ఇదివరకే ప్రారంభమైంది. ప్రభుత్వాన్ని స్తంభింప చేయడమే ప్రజల యొక్క కర్తవ్యం. కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణా ఎడ పక్షపాతంతోనే వర్తిస్తోంది. అక్టోబరులో నేను ప్రధాన మంత్రిని చూసినప్పుడు గూడా తాము ఏమైనా పరిష్కారమిస్తే తెలంగాణా వారే మనుకుంటారో అనే అమె భయపడ్డారు. ఆంధ్రప్రజలు ఏమనుకుంటున్నారో వారికి మొదటి నుంచి పట్టు లేదు. ఇప్పుడు ప్రజలు ఆంధ్ర ప్రాంతం అంటే వారికి గూడా ఆత్మగౌరవం, స్వాభిమానం, ప్రతిష్ట అనేవి ఉన్నాయని దేశమంతకీ చాటి చెప్తున్నారు. ప్రజల అభిప్రాయం వారు ఇవ్వాళ కాకపోతే రేపైనా గుర్తించి ప్రత్యేక ఆంధ్రను ఏర్పాటు చెయ్యక తప్పదు.

"ఈ ఉద్యమంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధం లేదనుకోవడం చాలా పొరపాటు. అసలు ఈ తగాదా అంతా ఉద్యోగులకు సంబంధించిన ముల్కీ నిబంధనం వల్లనే కదా వచ్చినది. వారి రాజధానిలోనే వారికి సమానమైన స్థానం లేదని వారికి తెలిసిపోయింది. గనుక వారి విధులను నిర్వర్తించ వలసిన అవసరం లేదు. మా ఉద్యమం అంతా అహింసాయుతమూ, శాంతి పథం మీదే ఉండగలదు. హింస సర్వత్రా వర్జించవలసి ఉన్నది."

పొగెంపాడులో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

నెల్లూరు, జనవరి 9: నెల్లూరు తాలూకా పొట్టేంపాడు గ్రామంలో గొప్ప ఉత్సవంచేసి ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనంచేశారు.

పొట్టేంపాడు సర్పంచ్ శ్రీ దామవరపు శ్రీనివాసులురెడ్డి జైఆంధ్ర పతాకాన్ని ఎగుర వేశారు.

శ్రీయుతులు ఎం. రమణారెడ్డి బి ఎస్ సి., డి. ద్వారకానాథరెడ్డి, కె. పద్మనాభరెడ్డి, కె. వి. కృష్ణారెడ్డి రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. (స్వ. వి.)

జిల్లా యువజన సర్వీసుల సలహా మండలులు

రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లాలన్నిటిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన తక్షణం జిల్లా యువజన సర్వీసుల సహాయమండలులను ఏర్పాటు చేసింది. వీటిలో పోలీసు సూపరింటెండెంటు సభ్యుడు, కోశాధికారిగా, జిల్లా విద్యాశాఖాధికారి (డి. ఇ. వో) సభ్యుడు కార్యదర్శిగా ఉంటారు మిగతా సభ్యులుగా జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, కార్యదర్శి, సాంఘికరంగం, తదితర స్వచ్ఛంద సంస్థలకు ప్రాతినిధ్యం వహించే ముగ్గురు అనధికారులు (వీరిని కలెక్టరు నామినేట్ చేస్తారు), ఆ జిల్లాలో విశ్వవిద్యాలయం ఉంటే ఆ విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ఉంటారు. ఈ ముగ్గురు అనధికారులలో ఒక స్త్రీకూడా ఉంటుంది

యువజన సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు పరచడానికి, జిల్లాలో యువజన సంక్షేమానికి సంబంధించిన యావత్తు కార్యక్రమంపట్ల సమన్వయపూర్వకమైన వైఖరిని అవలంబించాలని దృష్ట్యా ఈ సలహా మండలులను ఏర్పాటు చేయడం అవసరమని ప్రభుత్వం భావించింది.

కావలి సమితి ఉపాధ్యక్షుని మృతి

నెల్లూరు, జనవరి 9 కావలి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పేర్లపాలెం యానాదినాయుడు నిన్న లోగోలో మరణించారు. (స్వ. వి.)

రాజమండ్రిలో నిరాహార దీక్షలు

రాజమండ్రి, జనవరి 9: ఇక్కడ నేటి నిరాహారదీక్ష శిబిరాలలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి,

రోజూ ఒక ఒక జట్టు స్త్రీ పురుష వలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలపై జైఆంధ్ర పతాకాలను ఎగురవేసి ఆరెస్టు అవుతున్నారు. (స్వ. వి.)

గోదావరిలో కాకాని అస్థికలు నిమజ్జనం

రాజమండ్రి, జనవరి 9: వీరవాకాని వెంకటరత్నం అస్థికలను ఆర్. టి. సి. యూనియన్ సభ్యులు బస్సులో ఈ రోజు ఉదయం ఇక్కడకు తెచ్చారు. శ్రీ పోతుం వీరభద్రరావు నాయకత్వంలో వాటిని ఊరేగించి తీసుకువెళ్ళి పుష్కరిణీవద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు. (స్వ. వి.)

Tenby Pilot
సర్వీస్ & ఫ్లష్
రేంజి ఉపకరణములు
శ్రేష్ఠతలోను మరియు మన్నికలోను ఉత్తమమైనవి.
70 యేండ్లుగా
ఖండాంతర ఖ్యాతిగలవి
టెన్‌బీ డీలర్లు
యెల్లప్పుడు మీ సేవలో మండగలరు.

రొంపకు చికిత్స
విక్స్ వేపొరబ్ చికిత్స



రాష్ట్రప్రభుత్వాన్ని ఇక గుర్తించ నవసరంలేదు

కడప సభలో ప్రముఖుల సూచన: ప్రజా ప్రతినిధు లంతా రాజీనామా చేయాలని విజ్ఞప్తి

కడప, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గల గుర్తింపును రద్దు చేయాలని సంపురు వక్తలు మొన్న నిక్కడ ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల సమష్టి కార్యాచరణమండలి ఆధ్వర్యాన పురపాలక ఉద్యోగ పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభలో నూచించారు. శ్రీ వెంకన్ననాయుడు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితి ఇక తిరుగులేనట్టిదిగా ఆయన వర్ణించారు. విద్యార్థులు ప్రత్యేక ఆంధ్ర ఏర్పడేవరకు పోరాడగలరని, ఎట్టి త్యాగాలకయినా వారు సిద్ధపడే వున్నారని చెప్పారు. తిరుపతిలో సమావేశమయిన కాంగ్రెసు నాయకులు యువజనులకు ఏవిధ మయిన ఆదేశాన్ని ఇచ్చారో పొదాన్ని ఖండించారు. కాంగ్రెసు శాసనసభ్యులు, ఎం. పి. లు, మంత్రులు అంతా రాజీనామాచేసి ఉద్యమం నుండి తప్పిపోవడానికి ముందుగా నాయకత్వం వహించాలని కోరారు. ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్యనుగాని, ప్రస్తుత రాష్ట్ర ప్రజాభ్యుదయాన్ని గుర్తించవలసిన అగత్యం ఉందేనని స్పష్టం చేశారు.

(విద్యార్థులు పారిజాతు కార్యదర్శి—ఆంధ్ర యూనివర్శిటీ కార్యాచరణ సమితి క్రిష్ణారామమూర్తి, బిలా ఎల్ జి. ఒ. సంఘాధ్యక్షులు పి. రత్న ప్రభావతి (సం ఎల్.ఎ.), మార్కండేయ శాస్త్రి, కుమార రాజా పాగిరి సుబ్బారాయుడు, జయరాజు, జి. సుబ్బారెడ్డి (కన్వీనరు—పంచాయతీ రాజ్య ఏబ్బంది సంఘం) ప్రభృతులు ప్రసంగించారు.

కొత్తపేటలో సభ

కొత్తపేటలో జరిగిన బహిరంగసభ [illegible] బిల్లు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ముల్కీ నిబంధనల అమలు పరిణామాలు ఎలా ఉండేది వివరించారు. ప్రత్యేక ఆంధ్ర ఏర్పడేవరకు మళ్ళీ హైదరాబాదులో తాము అడుగుపెట్టబోవడంలేదని, ఎల్లుండి ఇక్కడి నుంచి బయల్దేరి ఆంధ్ర ప్రాంతానికి వెడుతున్నామని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘాధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇవాళ మధ్యాహ్నము బేగంపేటలోని శాంతి నిలయంలో పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ చెప్పారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఎల్లుండి ఇక్కడి నుంచి బయల్దేరి విమానంలో విజయవాడ వెళ్ళి, అక్కడి నుంచి కారులో రాజమహేంద్రవరంలో జరిగే పౌరహక్కుల రక్షణ సంఘం సమావేశానికి హాజరవుతారు.

అదే రోజు బయల్దేరి 12వ తేదీన గుంటూరులో జరిగే కాంగ్రెసు కార్యాచరణ సంఘ కార్యవర్గ సమావేశానికి రైల్లో వెడతారు.

తిరుపతి సభల నుంచి వచ్చాక అస్వస్థులుగా ఉన్న శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇప్పుడే కోలుకుంటున్నారు. అయినప్పటికీ రోజురోజుకు ఆంధ్రలో జరుగుతున్నదాల్పులు, ఉద్ధృతమవుతున్న ప్రజా ఉద్యమాన్ని గురించి ఆయన ఇలా అన్నారు: అమాయకులైన వారు కొందరు ఈ పోలీసు కాల్పులకు బలిఅవడం విచారకరం. శ్రీ యాదవ్ సన్నబియమవున్నారన్న వార్త సరికాదు. నేను అస్వస్థునిగా ఉన్నప్పుడు ఆయన నా దగ్గరకు వస్తాడని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ చెప్పారు. కాని ఆయన రాలేదు. కేంద్ర మంత్రుల బృందం గూడా ఇక్కడకు వచ్చి ఏమి చేయదలిచారో వారికే తెలియాలి. వారి రాకకు పూర్వం కేంద్ర రిజర్వు పోలీసు దళాన్ని ఇక్కడినుంచి ఉపసంహరించుకోవాలి. జరిగిన పోలీసు కాల్పులను గురించి న్యాయవిచారణ సంఘాన్ని నియమించాలి. నిర్బంధంలో ఉన్న ప్రత్యేక ఆంధ్ర ఉద్యమవాదు లందరినీ కారాగారాల నుంచి విముక్తి చేయాలి. ప్రజాభిప్రాయాన్ని మన్నిస్తామని ప్రకటన చెయ్యాలి.

"గుంటూరులో కార్యాచరణ సంఘం కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది. పన్ను నిరాకరణ ఉద్యమం ఆంధ్రలో ఇదివరకే ప్రారంభమైంది. ప్రభుత్వాన్ని స్తంభింప చేయడమే ప్రజల యొక్క కర్తవ్యం. కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణా ఎడ పక్షపాతంతోనే వర్తిస్తోంది. అక్టోబరులో నేను ప్రధాన మంత్రిని చూసినప్పుడు గూడా తాము ఏమైనా పరిష్కారమిస్తే తెలంగాణా వారే మనుకుంటారో అనే అమె భయపడ్డారు. ఆంధ్రప్రజలు ఏమనుకుంటున్నారో వారికి మొదటి నుంచి పట్టు లేదు. ఇప్పుడు ప్రజలు ఆంధ్ర ప్రాంతం అంటే వారికి గూడా ఆత్మగౌరవం, స్వాభిమానం, ప్రతిష్ట అనేవి ఉన్నాయని దేశమంతకీ చాటి చెప్తున్నారు.

లూనా 21 ప్రయోగం

మాస్కో, జనవరి 9: సోవియట్ రష్యా చంద్రమండలానికి లూనా 21 ప్రయోగించింది. మనుషులులేని ఆ వ్యోమనౌక అక్కడ నుంచి మట్టి మొదలైనవి తీసుకురాగలదని పాశ్చాత్య నిపుణులు భావిస్తున్నారు.

"మీ భవిష్యత్తులో ఉంది అదృష్టం"

ఎందుకుండరాదు? ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్ తాలూకు ప్రతీ రూపాయిటిక్కెట్టుకీ, అయిదు లక్షలరూపాయలు బృహత్తర ప్రథమ బహుమతి గెలుచుకునే సదవకాశంఉంది. సొమ్ముచేసుకోడానికి మీకున్న అవకాశంవల్ల, రాష్ట్రంలో పోలీసు జవాన్లకుటుంబాలకు సహాయపడినట్టుకూడా ఉంటుంది.

ఈ బహుమతుల నొకసారి పరికించండి!

మొదటి బహుమతి 5,00,000 లరూ
రెండవ బహుమతి 3,00,000 రూ మూడవ బహుమతి 1,00,000 రూ
నాలుగవ బహుమతి 50,000 రూ అయిదవ బహుమతి 25,000 రూ
ఆరవ బహుమతి 10,

సోమవారం విశాఖపట్టణంలో 2 సార్లు బాష్పవాయు ప్రయోగం

ఆంధ్ర ప్రాంతంలో పెక్కుమంది నిర్బంధం: ఒంగోలు—తెనాలి సెక్షన్‌లో ఫిష్‌ప్లేట్లు లగింపు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9: విశాఖపట్నంలో పోలీసువారు నిన్న రెండు సందర్భాలలో బాష్పవాయు ప్రయోగానికి పూనుకున్నారు

మొన్నరాత్రి జరిగిన పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించటంతో ఆగ్రహం చెందిన ఆందోళనకారులు గుంపులుగాచేరి గృహ దహనాలకూ, ఆస్తి నిధ్వంస చర్యలకూ పూనుకోగా పోలీసులు వారిని చెదరగొట్టేందుకు బాష్పవాయు ప్రయోగానికి పూనుకున్నారని ఇక్కడికి సమాచారం అందింది.

మొన్న రాత్రి విశాఖలో జరిగిన పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించగా మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. లాటీచార్జీలో మరి 15 మంది, రాళ్లు తగిలి డజనుమందికి పైగా పోలీసులూ గాయపడ్డారు.

పోలీసు కాల్పులకు అధిక్షేపణ సూచకంగా నిన్న విశాఖ ప్రాంతంలోపూర్తి హర్తాల్ పాటించబడింది.

నిన్న ఉదయం ఆందోళనకారులు నిషేధాజ్ఞలను ధిక్కరించి అనేక ప్రాంతాలలో గుంపులు గుంపులుగా చేరారు. పట్టణమంతా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

లంబాడీకారులు ఒక పెట్రోలుబంకుకూ జగదాంబా థియేటర్‌వద్ద ఒక మోటారు సైకిల్‌కూ నిప్పు అంటించనికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిని చెదరగొట్టే నిమిత్తం బాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

కమ్యూనికేషన్స్ విభాగపైనందున విశాఖపట్నం పరిస్థితి ఇక్కడి పోలీసు వరాలకు కూడ సరిగా తెలియరావడంలేదు.

హైదరాబాద్‌నుండి విశాఖపట్నంమీదుగా కలకత్తా వెళ్లే యిండియన్ ఎయిర్‌లైన్స్ విమానం నిన్న విశాఖపట్నంలో దిగలేదు. సోలీస్ వైర్లెస్‌తప్ప విశాఖకూ, మిగిలిన రాష్ట్రానికీ గల సంబంధాలు అన్నీ తెగిపోయాయి.

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంలో కొంతమంది తుంటరులు టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో ప్రవేశించి 10 బ్యాటరీలను ధ్వంసం చేశారని సమాచారం అందింది.

చిత్తూరుజిల్లా పీలేరులో శ్రీమతి రాజమ్మ మరి 50 మంది మహిళలూ, కృష్ణాజిల్లా ఉయ్యూరులో 21 మంది, కంకిపాడులో 15 మంది, పామర్రులో 20 మంది, శ్రీరంగపురంలో 11 మంది నిషేధాజ్ఞలను ధిక్కరించి, జైఆంధ్ర పతాకాలను ప్రభుత్వ భవనాలపై ఎగురవేసి అరెస్టయినారు.

ద్రోణాచలంలో 40 మంది ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు నిషేధాజ్ఞలను ధిక్కరించి అరెస్టయినారు.

గుంటూరులో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ 500 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ చేబ్రోలు హనుమయ్య నాయకత్వాన పూరేంపు జరిపారు.

అనంతపురంజిల్లా కదిరిలో 150 మంది మహిళలు పాకాల—ధర్మవరం రైలును 45 నిమిషాలపాటు నిరిపారు. ఈ మహిళా బృందమే మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టుపై జైఆంధ్ర పతాకాని ఎగురవేసింది.

ఒంగోలు—తెనాలి సెక్షన్‌లపి ఢిల్లీ—మదరాస్ జనతా ఎక్స్‌ప్రెస్‌కు నిన్న సంభవించవలసిన ఒక ఘోర ప్రమాదం గస్తీ ఉద్యోగి అప్రమత్తత కారణంగా తొలగిపోయింది. ఈ రైమలో రెండుచోట్ల రైలు పట్టాల ఫిష్ ప్లేట్లు తొలగింపబడి ఉన్నాయి.

తూర్పు గోదావరిజిల్లా కపిలేశ్వరపురంలో కొందరు తుంటరులు మొన్న రాత్రి పోస్టాఫీసులకి జొరబడి పోస్టాఫీసు రికార్డులను నిప్పు అంటించారని ఇక్కడికి సమాచారం అందింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, ప్రగడ కోటయ్య ప్రభృతుల అరెస్టుతో ఆంధ్ర ప్రాంతంలో అంతరంగిక భద్రత చట్టం క్రింద ఇంతవరకూ అరెస్టు చేయబడిన వారి సంఖ్య 108 కి పెరిగింది.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం ప్రారంభమైన నేడవ గత రెండు నెలల కాలంలో ఉద్యమంలో మరణించినవారి సంఖ్య 35. అని అధికారికంగా పేర్కొనబడింది. ఆంధ్రప్రాంతంలో జరిగిన సంఘటనల్లో యింతవరకూ మొత్తం 230 మంది గాయపడ్డారని కూడ అధికారికంగా పేర్కొనబడింది.



నాగలాపురంలో నిరాహారదీక్ష జరిపిన నాలుగవ అయిదవ జట్టు.

తాడేపల్లిగూడెంలో రిలేనిరాహారదీక్ష జరిపిన మునిసిపల్ సిబ్బంది.

శాసనసభ్యుని వైఖరి మార్పు

ఒత్తిడివల్లనే తిరుపతి సభకు వెళ్ళినట్లు శ్రీ ముత్యాలు ప్రకటన

హైదరాబాద్, జనవరి 8: కాంగ్రెస్‌లో వుంటూ, సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌ను బలపరచాలని తాము నిర్ణయించుకున్నామనీ, అందువల్ల తాము నంబూర్తి పథకాన్ని, శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన్నీ బలపరుస్తున్నామనీ కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ జి. తాముల్లు ఒక ప్రకటన చేశారు.

నిరసన వర్షంలోనుండి వచ్చిన పత్రికలు కారణంగా తాము విజయవాడ, తిరుపతిలో నేర్పాటు చర్చం వారు ఏర్పాటు చేసిన సభలకు హాజరైనామని ఆయన అన్నారు.

తాడేపల్లిగూడెం ఆహారసంస్థ ఉద్యోగుల సంఘ కార్యవర్గం

తాడేపల్లి గూడెం, జనవరి 8: ఇక్కడి భారత ఆహార సంస్థ ఉద్యోగుల సంఘం వారు సమావేశమై, కార్య నిర్వాహకులనికి క్రింది వారిని ఎన్నుకున్నారు: అధ్యక్షుడు శ్రీ జి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ టి. వి. ఎస్. ప్రసాదరావు, సహాయ కార్యదర్శి శ్రీ పి. వి. కోటేశ్వరరావు, కోశాధికారి శ్రీ టి. కొండలరావు ఆడిటర్ శ్రీ కె. అప్పారావు. (స్వ. వి.

స్వర్ణవ్యాపారం జాతీయం

స్వర్ణకారులు, వ్యాపారుల సమావేశంలో సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: స్వర్ణ నియంత్రణ చట్టం ఫలితంగా స్వర్ణకారులకు, బంగారం వ్యాపారులకు ఏర్పడ్డ సమస్యలను పరిశీలించి, బంగారం అక్రమ రవాణాను, బంగారాన్ని దాచిపెట్టే దొరణిని అరికట్టే కొన్ని సమర్థమైన చర్యలను తీసుకోవడానికి సెంట్రల్ ఎక్సైజు కలెక్టరు బంగారం వ్యాపారులు, స్వతంత్రంగా పని చేసుకుంటున్న స్వర్ణకారుల సమక్షే, సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి స్వర్ణ నియంత్రణ అడ్మినిస్ట్రేటరు. భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రిత్వ శాఖ వంయుక్త కార్యదర్శి అధ్యక్షత వహించారు.

సమావేశానికి అసోసియేషను అధ్యక్షుడు శ్రీ గోవిందాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. శ్రీనివాసాచారి, వీ. పీ. స్వర్ణకార్ సంఘ్ అధ్యక్షుడు శ్రీ సిహెచ్. చంద్రమౌళి, మరో నలుగురు హాజరైనారు.

బంగారుపరిశ్రమను తయారుచేసే హక్కు బంగారం వ్యాపారులకు ఇవ్వబడిందనీ, వారు స్వర్ణకారులను స్వలాభానికి వాడుకుంటున్నారనీ స్వర్ణనియంత్రణ అడ్మినిస్ట్రేటరుకు ఈ విషయాలలో తెలియజేయబడింది. స్వర్ణకారులు తమ వృత్తిని సాగించడానికి వారికి ముడి సరుకులను ఇవ్వడంలేదు. బంగారం వ్యాపారాన్ని జాతీయం చేయాలని సమావేశంలో సూచించబడింది.

అడ్మినిస్ట్రేటరు ఈ సూచనలు వీ శాఖతో సేయబడ్డాయో ఆ భాగాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడానికి వాగ్దానం చేశారు.

మదరాసు 'లాడ్జి'లో తిరునెల్వేలి డాక్టర్ మృతి

మద్రాసు, జనవరి 8: తిరునెల్వేలి మెడికల్ కాలేజి ఆస్పత్రికి చెందినట్లు చెప్పబడుతున్న డా: ఇ. ధర్మలింగం (40) ఇవ్వాళ ఉదయం పార్క్ టవున్‌లోని ఒక లాడ్జి గదిలో చనిపోయినట్లు తెలియవచ్చింది. ఈ వ్యక్తి నిన్న ఉదయం మద్రాసుకు వచ్చి పట్టు, ఆ లాడ్జిలో రూము తీసుకున్నట్లూ, తమ రాక ఉద్యోగ విషయకమని లాడ్జి రిజిష్టరులో పేర్కొన్నట్లు తెలుస్తున్నది. రాత్రి 8 గంటలకే పడుకోవానికి వెళ్లినట్లనిపి ఉదయం చాల సేపు వేలుకో పోవడం చేత లాడ్జి సిబ్బంది సందేహంపై పోలీసులు పిలిపించగా, వారు లోపల గడియ వేసిన గది తలుపుల తెరిచి చూశారు. చనిపోయి పుస్తు డాక్టరు చేతిలో ఒక సిరంజి, కొన్ని "పెతడిన్" ట్యూబులు కనిపించాయి. ఆయన బట్ట మీద పైపేరు కలిగిన లెటర్ పేడ్ వుండినట్లు తెలుస్తున్నది. పోలీసులు మృతదేహాన్ని జనరల్ ఆస్పత్రి శవ గిడ్డంగికి పంపి దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రతిపక్షాలపై ప్రధాని విమర్శ: శ్రీ వాజ్‌పాయ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రతిపక్షాలను ప్రధాని విమర్శించడంలో ఉద్దేశం ప్రభుత్వ వైఫల్యానికి సాకులు చెప్పడమేనని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. బి. వాజ్‌పేయీ ఢిల్లీ ప్రదేశ్ జనసంఘం వారి కనిభరో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

అమెరికా గూఢచారి సంస్థ విషయమై చేసిన స్టాంటుపై దీని అసలు రంగూ బైటపడి పోగలదని ఆయన అన్నారు.

రెండేళ్లుగా గరీబీ హటావో గురించి అధికార పక్షం ఎంత బిగ్గరగా చెబుతూ వుంటే అంత ఎక్కువగా ధరలు పెరిగి పోతున్నాయని ఆయన విమర్శించారు.

'సుఖాది' ఆహారం : ప్రధానికి మచ్చు

భిర్ (మహారాష్ట్ర), జనవరి 7: మాంసకృత్తులు విస్తారంగా కల ఆహారం 'సుఖాది'ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నేడు ఆస్తిలో కరవుప్రాంతాల ప్రజలకు దానిని పంచిపెట్టే పథకాన్ని ప్రారంభించినప్పుడు రుచి చూశారు.

శ్రీ సద్గురు సేవాసంఘ్‌కు చెందిన శ్రీ అరవింద్ మఫత్‌లాల్ 'సుఖాది'లో మాంసకృత్తులు పుష్కలంగా ఉన్నాయని తెలియజేస్తూ ఆమెకు 200 గ్రాములు ఉన్న ఆ ఆహారం ప్యాకెట్‌ను బహుకరించారు.

ఈ ఆహారం రుచిగాఉన్నట్టు దానిని రుచి చూసినవారు తెల్పారు.

ఈశ్వరీబాయి. జనార్దనరెడ్డి సమిష్టి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 8: కరీంనగర్ జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితిని ప్రభుత్వం పరిష్కరించలేక పోయిందంటూ ఆవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తూ శ్రీమతి జె ఈశ్వరీ బాబ్, ఎం. ఎల్. ఏ., శ్రీ పి. జనార్దన రెడ్డి, ఎం. ఎల్. ఏ. లు సమిష్టి ప్రకటన చేశారు.

విద్యుత్ సప్లయ్ కొరవడి ఉత్పత్తి, అందువల్ల పంటలు నష్టం కలుగుతున్నదని కూడా వారు తెల్పారు.

ప్రొద్దుటూరులో విద్యుత్ సిబ్బంది సమ్మె

ప్రొద్దుటూరు, జనవరి 8: విద్యుచ్ఛక్తి శాఖ సిబ్బంది అంతా సమ్మె చేస్తున్నారు. వారి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ముగు పోరు తున్నారు.

ఈ సమ్మె ఫలితంగా యిక్కడ నీరు సరఫరా కాకుండాచేసి, ప్రజలు బాగా నీరు కొంటున్నారు. టెలిఫోనులు, టెలిగ్రాఫ్ ఆఫీసు పని చెయ్యడానికి అంతరాయం కలిగింది. (స్వ.వి.)

ఫిబ్రవరికి చక్కెర కోటా

న్యూఢిల్లీ, జనవరి 9: వచ్చే ఫిబ్రవరికి ఫ్యాక్టరీ నుంచి 2 7 0 000 టన్నుల చక్కెర విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఉత్తరవులు జారీచేసింది. అందులో 1 8 0 000 టన్నులు [illegible] మిగతా మార్కెట్టులో [illegible]

దంత ఆరోగ్య సర్వీసు పథకం ఏర్పాటుకు దంతవైద్యులవిజ్ఞప్తి

అహ్మదాబాదు, జనవరి 8: కేంద్ర సహాయంకల ఇతర కార్యక్రమాల పద్ధతిలో దంత ఆరోగ్య సర్వీసు పథకాన్ని ఏర్పాటు చేయాలని, దానిని ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని కోరుతూ ఇక్కడ మూడు రోజులపాటు జరిగిన భారత దంత వైద్యుల సభ ఒక తీర్మానం చేసింది. ఈ సభ విస్పష్టతతో ముగిసింది

భారత దంతవైద్యుల మండలికి ఎన్నుకోవడానికి 'ఎ' 'బి' గ్రూపుల దంతవైద్యులమధ్య వర్గీకరణ ఉండదని కూడా సభ మరో తీర్మానంలో కోరింది.

గ్రామీణ ప్రాంతాలలోని రిజిస్టర్డ్ దంత్ వైద్యులకు భారత దంత వైద్యుల సంఘం, స్థానికదంతవైద్యసంస్థలసహాయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్నాళ్లకొకసారి రిఫ్రెషర్ కోర్సులను నిర్వహిస్తూ ఉండాలని సభ సూచించింది.

కర్నూలులో కాకాని అస్థి నిమజ్జనం: తుంగభద్ర—హంద్రీ సంగమంవద్ద వేలాదిప్రజల శ్రద్ధాంజలి

కర్నూలు, జనవరి 8: కీర్తిశేషుడు కాకాని వెంకట రత్నం అస్థికలను తుంగభద్ర,—హంద్రీ నదుల పవిత్ర సంగమంలో నిమజ్జనం చేశారు.

వేదోక్తంగా నిన్న జరిగిన ఈ అస్థినిమజ్జన కార్యక్రమాన్ని చూడ వచ్చిన పదివేల మంది ప్రజలలో, స్త్రీలూ, బాలికలూ కూడా వున్నారు.

అంతకుముందు వీర కాకానిఅస్థికలపాత్రను ప్రజలు దర్శించి ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉంచబడ జరిగింది.

అక్కడి నుండి ఆ పాత్రను పూలతో, త్రివర్ణ పతకతో అలంకరించబడిన జీపులో నూరేగింపుగా సంగమానికి తెచ్చారు. మైలు పొడవున సాగిన ఈ పూరేంపులో ఎన్. జి. ఓ. లు, విద్యార్థులు, కాంగ్రెస్ వాదులు, ఉపాధ్యాయులు, స్త్రీలు, ఇతర సంస్థలవారు పాల్గొన్నారు. ఏభుల కిరువంకలా బారులు తీర్చి నిలిచిన జనం ముకుళిత హస్తాలతో వీర కాకాని తమశ్రద్ధాంజలి ఘటించారు అస్థికల పాత్రపై పూలవాన కురిపించారు.

కర్నూలు పంచాయతీ సమితి సభ్యులు నాగప్ప, రామకృష్ణారెడ్డి, పోబులయ్యలు, నిన్న పంచాయతీ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్రం కొరకు దీక్ష ప్రారంభించిన రెండవ పంచాయతీ సమితిసభ్యుల బృందం యిది.

కలెక్టర్ కార్యాలయం ముందుఉ ఉపాధ్యాయ పరిషత్, టీచర్స్ ఫెడరేషన్‌కు, చెందిన ఉపాధ్యాయులు శ్రీయుతులు జి. నరసింహులు, వీరన్న, రాచయ్య, గురప్ప, పి. వి. నరసింహులు, అశ్వత్థామయ్య, సయ్యద్ గఫూర్, నూర్ అహ్మద్, సయ్యద్ నిజాముద్దీన్, కరీం, యూసఫ్, చెన్నప్ప, శ్రీమతి రమణమ్మ, ఆరోగ్య మేరీ రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

అంతకుముందు ఉడిపి హోటల్‌నుండి కలెక్టర్ కార్యాలయానికి బ్రహ్మాండమైన పూరేంపుజరిగింది. నిషేధాజ్ఞలనుధిక్కరిస్తూ జరిగిన ఈ పూరేంపుకు శ్రీ డి. వి. రమణయ్య నాయకత్వం వహించారు. ఉపాధ్యాయుల రిలే నిరసన దీక్షలకు నాయకుడు శ్రీ మల్లి కార్జున శాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు.

కర్నూలు పట్టణ రజక సంఘం సభ్యులు మంకప్ప, పెద్దగోకారి, లచ్చప్ప, వెంకటేశ్వర్లు, నరసింహులు, కలెక్టరు కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఇంతకుముందు వారు పురవీధులలో పూరేగింపు జరిపారు.

కర్నూలు పట్టణ ఎన్. జి. ఓ. లు, వాయూ బ్రాహ్మణులు కలెక్టరు కార్యాలయం ముందు తమరిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

గార్లదిన్నెపురం గ్రామస్థులు శ్రీయుతులు చింతరుంట లక్ష్మీరెడ్డి (వయస్సు 70) తిరుపాలు రిత్వ, రామకృష్ణారెడ్డి, వారె రంగన్న, శ్రీరాములు, ఎం. వై. రవీంద్రనాథ కర్నం క్రింద గత 5వ లేదీన నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఇందు శ్రీ లక్ష్మీరెడ్డి మరణ దీక్షకు పూనుకున్నారు.

కర్నూలులో దేవాదాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. వి. రమణ, ఆయన కుమార్తెలు, మాధవీ లత, లక్ష్మీ, కుటుంబసభ్యులు [illegible] కలెక్టర్ కార్యాలయంముందు [illegible] రెండవ ఉపాధ్యాయులు పాలూపిన్ [illegible]

ముస్సుందు ఆహారావసరాలు తీర్చేందుకు...

గంగ, బ్రహ్మపుత్ర, కావేరీలను కలపడం అవసరం: కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 9: ఈ శతాబ్దాంతపు ఆహార అవసరాలు తీర్చడానికి గంగ, బ్రహ్మపుత్ర, కావేరీనదులను కలిపే జాతీయ నదీ జలాల అనుసంధాన పథకాన్ని విధిగా అమలుపరచి తీరవలసిందే నని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న స్పష్టం చేశారు.

క్రీ. శ. 2000 సంవత్సరానికి జనాభా 9 కోట్లకు పెరుగుతుందని, అప్పటికి ఇప్పటికంటె 10 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా కావలసి వుంటుందని ఆయన అన్నారు.

దేశంలో [illegible] 40 [illegible] ఎకరాలలో మూడవ వంతు మాత్రమే నీటి పారుదల చెయ్యబడుతున్నదన్నారు. ఇంకా [illegible]

మని, మిగతాది వర్షపు నీటి ప్రాంతమని ఆయన పేర్కొన్నారు.

జాలీయ నదీజలాల వినియోగ పథకం ప్రాముఖ్యాన్ని డాక్టర్ రావు విలేఖరులకు వివరిస్తూ నదీజల సంపదలో పూర్తిగా రెండు వంతులు గంగ, బ్రహ్మపుత్రలవల్ల ఉత్తర భారతంలోనే వుందనీ, మిగిలిన మూడవవంతు మిగతా ప్రాంతాలలో వుందనీ ఆయన అన్నారు. వృద్ధాగాపోతున్న మంచులు జలాలు కొరత ప్రాంతాలకు తగలించక పోయినట్లయితే అహారోత్పత్తికి నీటిపారుదల సౌకర్యాలు కన్పించడం నీలుపడదన్నారు.

[illegible]

10, 11 తేదీలలో సామూహిక సెలవు

తెలంగాణా నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల నిర్ణయం

హైదరాబాద్, జనవరి 9: కేంద్ర మంత్రుల బృందం రాకకు అధిక్షేపణ సూచకంగా జనవరి 10, 11 తేదీలలో సామూహికంగా కాజువల్ సెలవు పెట్టాలని తెలంగాణా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘాల కార్యాచరణ సంఘం పిలుపు యిచ్చింది.

ఉద్యోగులతో సహా తెలంగాణాలోని అన్ని వర్గాల వారు ఏంచక్రూత పథకాన్ని అంగీకరించారని స్వార్థపరులైన కొందరు తెలంగాణా నాయకులు తప్పుడు ప్రచారం చేయటం సరిదిద్దుకరమని కార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ కె. రామకృష్ణ రెడ్డి ఒక ప్రకటన చేశారు.

మహారాష్ట్రలో దుర్భిక్ష బాధితులకు సహాయం

హైదరాబాద్, జనవరి 8: దుర్భిక్ష బాధితులకు సహాయంగా కొంకన్ రైల్వే ప్రాజెక్టు నిర్మాణం కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ న్యూఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

మహారాష్ట్రలో మరి మూడు రైల్వే ప్రాజెక్టులు కూడా మంజూరు చెయ్యబడ్డాయని ఆమె వెల్లడించారు.

విద్యాలయాలు తెరవాలని విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 8: తెలంగాణా ప్రాంతంలోని సాంకేతిక విద్యా సంస్థలను జనవరి 10 వ తేదీనుండి తెరవాలని తెలంగాణా సాంకేతిక విద్యార్థుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, విద్యార్థి నాయకుడు శ్రీ మీర్జా బేగ్ అధికారులకు విజ్ఞప్తిచేశారు: విద్యార్థుల పాటాలు పోగొట్టుకోరాదని, అవసరమైన కాంక్షి పెడుచేసుకోరాదని విశ్వాసం చూపుకున్నట్టు ఆయన తెల్పారు.

రామాయణ పురాణ ప్రవచనం సంపూర్తి

మద్రాస్, జనవరి 8: త్యాగరాయనగర్‌లోని లలిత కళ్యాణమండపంలో శ్రీ మలాది చంద్రశేఖరశాస్త్రిగారు 15 రోజులపాటు రామాయణ కథాకాలక్షేపం సేశారు.

ఈ సందర్భంగా గత 29వ తేదీన జరిగిన చివరిరోజు కార్యక్రమానికి పద్మశ్రీ వి. చిత్తూరు వి.నాగయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మంటపాల వేంకటేశ్వరరావు, యామిజాల పద్మనాభస్వామి, ముదిగొండ లింగమూర్తి, డా. సీ.సూర్యనారాయణమూర్తి, తదితరులు ప్రసంగించారు. ఇంతకుముందు శ్రీ జె.వి. సోమయాజులు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి. వెంకటసుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

30వ తేదీన అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాప్రియ, కళావాహిని, కళాభారతి, కళానిలయ, చెన్నపురి ఆంధ్రమహాసభ, చెలవాడు మహాసభ, తదితర సంస్థలు ప్రముఖులు అధ్యక్షత వహించడం జరిగింది.

శ్రీ ఉమ్మడి శ్రీరాములుచెట్టి శ్రీ శాస్త్రికి వెండి సింహాసనం అమర్చబడిన ఏనుగుబొమ్మను (దారుశిల్పం) బహూకరించారు. ఇంకా అనేక మంది ప్రశస్తులు అనేక బహుమతులు యిచ్చారు.

సమ్మె విరమించి సంప్రతింపులు ప్రారంభించండి: ఉద్యోగులకు కార్మికమంత్రి అంజయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 9: సమ్మెచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వెంటనే తమ సమ్మెను విరమించి తమ కష్టనిష్టురాలన్నిటినీ తొలగించుకోటానికి సంప్రతింపులు ప్రారంభించాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా పూనిక వహించి వారి ఇబ్బందులను పరిష్కరించడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన అన్నారు.

కనీసం మానవతా దృష్టితో అయినా తమ సమ్మెవల్ల సాధారణ ప్రజానీకం యిబ్బంది పడకుండా చూడాలని శ్రీ లంజయ్య ముఖ్యంగా హాస్పిటళ్లలోనూ, విద్యుత్ శాఖలోనూ, నీటి సరఫరా శాఖలోనూ పనిచేస్తున్న వారికి విజ్ఞప్తి చేశారు.



WE DRAW-
YOU WIN..

Quality Steel Wires in Mild Steel, Medium Carbon & High Carbon Steel to HIGH Standards

Various types and sizes for a wide range of applications

We draw wires that help you turn out products of excellence and furnish a solid base to WIN the race for profits.

Ours is a well-equipped wire drawing plant. We offer total excellence—in quality, service, reasonable prices and reliable delivery.

We have plans to manufacture various other types of Steel Wires.



KS STEEL
KARNATAK

KARNATAK STEEL & WIRE PRODUCTS PRIVATE LTD.
11th Mile, Mysore Road, Kengeri, Bangalore (South)
Phone: KUMBALGOD-43
Grams: ALLWIRES—KENGERI

karnatak steel- for total excellence

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press 5 & 7, Thambu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.